జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే లక్ష్యంతో దేశ ప్రజలను పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేశారు, చేస్తూనే ఉన్నారు. అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కానీ లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టారు. మన రాజ్యాంగ నిర్మాతలు ప్రజారోగ్యం విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యలగూర్చి రాజ్యాంగంలో పొందుపరిచారు. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా నేటికీ అందరికీపరిపూర్ణ ఆరోగ్య వసతులు కల్పించడం అటుంచి కనీస వైద్యం అందించడంలో కేంద్ర,రాష్ట్ర పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ఎన్నిఆస్పత్రులు ఏర్పాటు చేసినా, ఎంత డబ్బు ఖర్చుచేసినా, ఎంత మంది డాక్టర్లను నియమించినా వ్యాధులను నియంత్రించడంలో విఫలమవుతున్నారనేది కాదనలేని వాస్తవం. తెలుగు రాష్ట్రాలతోసహా దేశవ్యాప్తంగా కూడా వైద్యం విషయంలో లోటు స్పష్టంగా కన్పిస్తున్నది. మొన్న కరోనా విజృంభించిన సమయంలో వైద్యరంగం డొల్లతనం బయటపడింది. ప్రాణాపాయం నుండి కాపాడే మందుల సంగతి అటుంచి చివరకు ఆక్సిజన్ అందక వందల సంఖ్యలో ప్రాణాలు పోయాయంటే అర్థంచేసుకోవచ్చు. అధికారంలో ఉన్నపార్టీలు మారినప్పుడు, చివరకు మంత్రులు మారినప్పుడు కూడా విధానాలు మారిపోతున్నాయి. మందుల లేమి, సిబ్బంది, మౌలిక వసతుల కొరతతోపాటు ఉన్నతస్థాయిలో అవగాహనాలోపం, ఆశ్రితపక్షపాతం, అవినీతి, నిర్లక్ష్యం, అసమర్థత కారణంగా ఆశించినమేరకు ఉన్న సిబ్బందితో కూడా పనిచేయించలేకపోతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మండల కేంద్రాల్లో ఉన్న అనేక ఆస్పత్రుల్లో అవసరం మేరకు సిబ్బంది ఉండరు. డాక్టర్లు ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళ్తారో తెలియదు. ఒకవేళ వాళ్లంతా ఉన్నా మందులు ఉండవు. రోగనిర్ధారణకు సంబంధించిన పరికరాలున్నా అందులో వాడే రసాయనాలుండవు. ఉన్నా అవి కాలం చెల్లిపోయి ఉంటాయి. ప్రతిదానికి బయటకు వెళ్లి మందులు తెచ్చుకోండి,బయట పరీక్షలు చేయించుకోండి అంటూ చీటీలు రాసి పంపడం సర్వసాధారణమైపోయింది. చివరకు తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాకరంగా ఉన్న గాంధీ, ఉస్మానియా లాంటి ఆస్పత్రుల్లో కూడా ఇలాంటి దురదృష్టకర పరిస్థితులు నెలకొనడం బాధాకరం. దీనికి తోడు ప్రభుత్వ ఆస్పత్రులకు సరఫరా అవుతున్న మందుల్లో నాసిరకం ఉన్నాయనే ఆరోపణ ఏనాటి నుంచో వినిపిస్తున్నాయి. అవి వాడితే రోగాలు తగ్గే అవకాశాలు లేవనే అనుమానాలు రోజురోజుకు బలపడుతున్నాయి. గతంలో ప్రభుత్వం కొనుగోలు చేసిన మందుల విషయంలో జరిగిన అవకతవకలను పోలీసు శాఖ అధికారులు చేసిన దాడుల్లో బయటపడ్డాయి. ఈ మందుల సరఫరా కొందరు దళారుల కనుసన్నుల్లో జరుగుతున్నదనేది జగమెరిగిన సత్యం. ప్రభుత్వ ఆధీనంలోని వైద్యశాలల పరిస్థితి ఇలా వుంటే ఇక ప్రైవేట్ వైద్యం ఇటీవల కాలంలో సామాన్యులకు అందుకోలేనంతగా పెరిగిపోయింది. వ్యాధిని చూసి కాకుండా రోగిజేబునుచూసి చికిత్స చేసే పరిస్థితులు దాపురించాయి. ఫైవ్‌స్టార్ ఆస్పత్రుల కల్చర్ ప్రవేశించిన తర్వాత అందులోకి అడుగుపెట్టే పరిస్థితుల్లో మామూలు ప్రజలు లేరు. సాధారణ జ్వరాలు వచ్చినా, యూరిన్, బ్లడ్ వంటి చేయగలిగినవన్నీ పరీక్షలు రోగి ఆర్థిక పరిస్థితులను బట్టి చేయిస్తున్నారు. అవసరం ఉందో లేదో రోగులకు తెలియదు కనుక ప్రశ్నించే అవకాశం లేదు. అధికశాతం ప్రైవేట్ ఆస్పత్రులు ఇదేరకమైన వ్యాపారంలో పయనిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు కొన్ని ఆస్పత్రులకు కల్పతరువుగా మారాయి. ఇది కొందరు ప్రజలకు ఉపయోగపడుతున్నమాట వాస్తవమేకావచ్చు. అంతకుమించి దోపిడీ జరుగుతున్నది. పట్టించుకునే పరిస్థితుల్లో పాలకులు లేరు. చివరకు ఫైవ్‌స్టార్ ఆస్పత్రుల్లో ప్రభుత్వం డబ్బుచెల్లించలేని పేదలను విడదీసి చూసే దౌర్భాగ్యపు పరిస్థితి నెలకొన్నది. గత రెండుదశాబ్దాలుగా తెలుగు రాష్ట్రాల్లోనే ఏయే ఆస్పత్రికి ఎన్నికోట్ల రూపాయలు ఇచ్చారో లెక్కలు తీస్తే విస్తుపోవాల్సి వస్తుంది. ఈ డబ్బంతా ప్రభుత్వాస్పత్రులకు వెచ్చించి జిల్లాకు ఒకఆస్పత్రినిర్మించి, అన్నిహంగులు కల్పించి ఉంటే ప్రభుత్వరంగంలోనే ఎంతో అభివృద్ధి చెంది ఉండేదని డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. ఇక కుగ్రామాల్లో పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణి అవుతున్న కొందరు మందులు ఇస్తున్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో అటెండర్లుగా, వార్డుబాయ్‌లుగా పనిచేసినవారు, స్వీపర్లుగా ఉన్నవారు గ్రామాల్లో డాక్టర్లుగా బాహాటంగాబోర్డులు పెట్టుకొని చెలామణి అవుతున్నారు. మందుల పేర్లు కూడారాయలేనివారు, చదవలేనివారు ఈ డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. చిన్నచిన్న ఆపరేషన్లు చేయడానికికూడా వెనుకాడడంలేదు. అయినా వారివద్దకే గ్రామీణ ప్రజలు ఎక్కువగా పోతుండడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. ప్రభుత్వ డాక్టర్లు ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళ్తారో తెలియదు. కానీ ఆ డాక్టర్లు అందుబాటులో ఉంటారని రాత్రి,అర్ధరాత్రి కేకవేసినా వచ్చి చూస్తారని చెప్తున్నారు. ఇలావచ్చీరాని వైద్యంతో వారు చేస్తున్న చికిత్సలతో ఎందరో అమాయకులు ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు. మరొకపక్క నకిలీ,నాసిరకంమందులు ఇటీవలకాలంలో విపరీతంగా మార్కెట్లోకిచేరుకున్నట్లు గతవారం రోజులుగా తెలంగాణలో అధికారులు చేస్తున్న దాడులు స్పష్టం చేస్తున్నాయి. ఇవన్నీ కలిపి ప్రజారోగ్యాన్ని పతనం అంచునకు తీసుకుపోతున్నాయి. పాలకులు ప్రజారోగ్యంపై మాటలు కాకుండా చేతల్లో చూపాలి.

మన సమస్యలకు పరిష్కారాలు మనదగ్గరే ఉంటాయి. కానీ మనం ఎవరో పరిష్కరించాలని అనుకుంటామంతే.



షేక్‌స్పియర్

మనిషి తన ధనాన్ని బుర్రగా మార్చుకుంటే దాన్నెవరూ తస్కరించలేరు. జ్ఞానంపై పెట్టిన పెట్టుబడి ఎల్లప్పుడూ మంచి వడ్డీనే ఇస్తుంది.



జేన్‌పోర్టర్

# ఐక్యరాజ్యసమితి వ్యవహారశైలిపై భారత్ ఆక్షేపణ

**ప్రపంచ ఆర్థికవ్యవస్థను అతలాకుతలం చేసిన కరోనా కల్లోలం తరువాత కూడా దేశంలోని 140 కోట్ల ప్రజలకు ఉచితవ్యాక్సిన్, అల్పాదాయ వర్గాలకు ఉచిత రేషన్ అందించి ఆర్థికప్రగతి వేగాన్ని సంరక్షించుకుంటూ ప్రపంచంలోనే ఆర్థికంగా అత్యంత శక్తివంతమైన ఐదవ దేశంగా ఎదగడాన్ని చైనా జీర్ణించుకోలేకపోతోంది. అయితే ప్రపంచశాంతి కోసం అహర్నిశలు పాటుపడుతూ అన్ని దేశాలతో మైత్రీ సంబంధాన్ని కొనసాగిస్తూ వసుదైక కుటుంబ భావనతో చరిత్రలో ఏనాడూ కూడా ఇతరదేశాలపై దండెత్తని శాంతి కాముకమైన భారతదేశానికి ఐక్యరాజ్యసమితి భద్ర తా మండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించడం సముచితమేకాక ఐక్యరాజ్యసమితి గౌరవాన్నికూడా ఇనుమడింప చేస్తుంది.**



యేచన్ చంద్రశేఖర్

మొదటి ప్రపంచ యుద్ధం అనంతరం ఏర్పడిన సంస్థ లీగ్ ఆఫ్ నేషన్స్‌కు కొనసాగింపుగా 1945లో రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత అంతర్జాతీయ శాంతి భద్రతలను కాపాడటానికి, ఆర్థిక, సామాజిక, మానవతా సమస్యలపై దేశాల మధ్య సహకారాన్ని సాధించే ప్రయత్నంలో భాగంగా ఐక్యరాజ్యసమితి స్థాపించబడింది. ఐక్యరాజ్యసమితి చార్టర్ కింద జనవరి 17, 1946న స్థాపించబడిన ఆరు ప్రధాన విభాగాలలో ఒకటైన 'భద్రతా మండలి'లో ఐదు శాశ్వత సభ్య దేశాలైన అమెరికా, రష్యా, యునైటెడ్ కింగ్‌డమ్, చైనా, ఫ్రాన్స్‌లు 'వీటో' అధికారం కలిగి ఉండగా రొటేషన్ పద్ధతిలో రెండు సంవత్సరాల కాల పరిమితితో ఎంపిక కాబడే మరో 10దేశాలు అశాశ్వత సభ్య దేశాలుగా ఉంటాయి. లండన్‌లోని చర్చ్‌హౌస్, వెస్ట్ మినిస్టర్‌లో తొలి సమావేశం తరువాత అమెరికాలోని న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి శాశ్వత కార్యాలయం ఏర్పాటయింది. ఆరు విభాగాలలోనే మరొకటైన 'జనరల్ అసెంబ్లీ' అనేది ఐక్యరాజ్యసమితి ప్రధాన విధాన రూపకల్పన సంస్థ. సమితిలోని మొత్తం 193సభ్యదేశాలు జనరల్ అసెంబ్లీలో ప్రాతినిధ్యం వహిస్తాయి. ప్రతిసంవత్సరం సెప్టెంబరులో న్యూయార్క్‌లో జరిగే జనరల్ అసెంబ్లీ వార్షిక సమావేశాలకు అనేకమంది దేశాధినేతలు హాజరై ప్రసంగిస్తారు. శాంతిభద్రతలు,కొత్తసభ్యుల ప్రవేశం, బడ్జెట్ విషయాల వంటి ముఖ్యమైన విధానపరమైన నిర్ణయాలకు సాధారణ అసెంబ్లీలో మూడింట రెండువంతుల మెజారిటీ అవసరం. ఇతర అంశాలపై సాధారణ మెజారిటీతో నిర్ణయాలు తీసుకోబడతాయి. జనరల్ అసెంబ్లీ వార్షికసమావేశంలో ఒకసంవత్సరం పాటు కాలపరిమితి గల అధ్యక్ష పదవికి అభ్యర్థిని ఎన్నుకుంటారు. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత వాటి ప్రాముఖ్యత ఆధారంగా కొన్నిసార్లు 'పి5'గా పిలువబడే ఐదుదేశాలకు భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం మంజూరు చేయబడింది. భద్రతా మండలిలో ఇతర సభ్యులకు లేని వీటో విశేష అధికారం శాశ్వతసభ్యులకు సంక్రమింపబడింది. ఐక్యరాజ్యసమితి ఓపెన్ హ్యామ్ అంతర్జాతీయ న్యాయసూత్రం ప్రకారం రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత వాటి ప్రాముఖ్యత ఆధారంగా కొన్నిసార్లు పి5గా పిలువబడే ఐదుదేశాలకు భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం మంజూరు చేయబడింది. 1945 నాటి పరిస్థితుల ఆధారంగా 'శాశ్వత సభ్యత్వం' కట్టబెట్టిన ఐదు దేశాలతోనే భద్రతా మండలి వ్యవహారాలను కొనసాగిస్తూ ప్రపంచంలోనే ఐదవ ఆర్థిక వ్యవస్థగా, నూటనలభై కోట్లపై చిలుకు జనాభాతో అతిపెద్ద ప్రజాస్వామిక దేశంగా పరిఢవిల్లుతున్న భారతదేశానికి ఇంకాప్రాతినిధ్యం కల్పించకపోవడం అత్యంత ఆక్షేపణీయం. 1950లో అమెరికా, 1955లో భారత్‌కు ఐక్యరాజ్య సమితిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వజూపగా అప్పటి ప్రధాని నెహ్రూ అందుకు నిరాకరించి భారత్‌కు పక్కలో బల్లెంలా నిరంతరం కాలు దువ్వే చైనాకు శాశ్వత సభ్యత్వం కట్టబెట్టేలా సహకరించారన్న అంశం అప్పుడప్పుడు చర్చకు రావడం మనకు తెలుసు. 1986 రాజీవ్ గాంధీ, భారతదేశాన్ని అణ్వాయుధ దేశంగా మార్చిన తర్వాత వాజ్‌పేయిలు ఈ అంశాన్ని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీసమావేశాల్లో లేవనెత్తినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. యుఎన్ చార్టర్ ప్రకారం అంతర్జాతీయ శాంతి భద్రతలను పరిరక్షించాల్సిన బాధ్యత ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి భుజస్కంధాలపై ఉంది. మండలిలోని ప్రతిసభ్య దేశానికి ఒక ఓటు ఉంటుంది. చార్టర్ ప్రకారం అన్ని సభ్య దేశాలు కౌన్సిల్ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలి. అంతర్జాతీయంగా శాంతి భద్రతల సమస్య తలెత్తినప్పుడు వాటి ఉనికిని గుర్తించడంలో భద్రతామండలి ఎల్లప్పుడూ ముందుం




టుంది. ఇరుపక్షాలను గుర్తించి శాంతియుత మార్గాల ద్వారా సమస్య పరిష్కరించుకునేందుకు సిఫార్సులను అందిస్తుంది. పరిస్థితులు విషమించిన సందర్భాలలో శాంతి పునరుద్ధరణకు భద్రతామండలి ఆంక్షలు విధించడంతోపాటు అవసరమైతే తన నేతృత్వంలో పనిచేసే శాంతి భద్రతా బలగాలను వినియోగించి విధ్వంసాన్ని అరికట్టవచ్చు. అయితే అంతర్జాతీయ శాంతి భద్రతలను కాపాడే ప్రాథమిక బాధ్యతతో ఏర్పాటైన భద్రతా మండలి సమర్థతపై సంవత్సరంపైగా కొనసాగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధం,పాలస్తీనా స్వయం ప్రతిపత్తి కోసం ఇజ్రాయిల్, హమాస్‌ల మధ్య గాజాలో జరుగుతున్న యుద్ధం, లెబనాన్ స్థావరంగా ఇజ్రాయిల్‌పై జరుగుతున్న హెజ్బుల్లా తీవ్రవాద దాడులు, గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు,యెమెన్‌లోని హౌతి తీవ్రవాదులు సూయెజ్ కాలువగుండా ప్రయాణించే సరుకు రవాణానౌకలపై చేస్తున్న దాడులను అరికట్టడంలో ఐక్యరాజ్యసమితి వైఫల్యం చెందడం,నానాటికీ తీవ్రమవుతున్న ప్రపంచ ఉష్ణోగ్రతలను తగ్గించడానికి చేపట్టాల్సిన కార్యాచరణపై ప్రపంచ దేశాలను ఏకతాటిపై తీసుకురావడంలో చొరవ చూపకపోవడం నేపథ్యంలో సందేహాలు పెల్లుబుకుతున్నాయి. ఏప్రిల్ 2023 నాటికి 120సభ్యదేశాల నుండి 97వేల కంటే ఎక్కువమందిసిబ్బంది ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక కార్యక్రమాలకు సేవలందిస్తుండగా గత 70 సంవత్సరాలలో భారతదేశం రెండులక్షల సైనిక, పోలీసు సిబ్బందిని అందించింది. నవంబర్ 30, 2023 నాటికి 6,247మంది సిబ్బందితో నేపాల్, 6,197 మంది సైనికులతో బంగ్లాదేశ్ తరువాత 6,073 మంది సిబ్బందితో ప్రపంచవ్యాప్తంగా ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక ప్రయత్నాలకు అత్యధిక దళాల సహకారాన్ని అందించిన మూడవ దేశంగా భారత్ నిలిచింది. 1948 నుండి ప్రపంచవ్యాప్తంగా ఐక్యరాజ్యసమితి నిర్వహించిన 71 శాంతి పరిరక్షక కార్యకలాపాలకుగాను49లో భారత దళాలు పాల్గొనడం భారత చిత్తశుద్ధికి నిదర్శనం. ఇదిలావుండే 2019లో చైనాలో ఉనికిలోకి వచ్చిన కరోనా వైరస్ అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలను కుదేలు చేయడంతోపాటు లక్షలాది మందిని పొట్టనబెట్టుకుని ప్రపంచాన్నేవల్లకాడుగా మార్చిన సందర్భంలో సైతం నిర్లిప్త ధోరణి ప్రదర్శించడం,వివిధ దేశాలలో కొనసాగుతున్న విధ్వంసాలను అరికట్టడంలో విఫలం చెందడంపై ఐక్యరాజ్యసమితికి ప్రతి సంవత్సరం తాను చెల్లించే సొమ్ములో యాభైశాతం కోత విధించడంతోపాటు తన బలగాలలో సైతం యాభైశాతం కోత విధించింది. జపాన్ కొత్త విదేశాంగ మంత్రిగా నియమించబడిన యోకో కమికావాతో సహా జి4 (భారతదేశం,జర్మనీ,జపాన్, బ్రెజిల్) విదేశాంగ మంత్రుల సమావేశం న్యూయార్క్‌లో సెప్టెంబర్ 21,2023న న్యూయార్క్‌లో జరిగింది. భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వంకోసం పరస్పరం సహకరించుకుంటున్న ఈదేశాలు సమావేశం తరువాత చేసిన సంయుక్త ప్రకటనలో సమకాలీన భౌగోళిక రాజకీయవాస్తవాలను మెరుగ్గా ప్రతిబింబించేలా భద్రతామండలి శాశ్వత, అశాశ్వత సభ్యుల సంఖ్యను పెంచడంతోపాటు సమగ్రసంస్కరణలను చేపట్టాల్సిన తక్షణ తరుణం ఆసన్నమైందని ప్రకటించాయి. నిర్ణీత కాల వ్యవధిలో కచ్చితమైన ఫలితాలను సాధించేలక్ష్యంతో రాబోయే జనరల్ అసెంబ్లీలో సమస్యను లేవనెత్తడమేకాక దాని పరిష్కారానికి కూడా కట్టుబడి ఉన్నామని ప్రకటించడం గమనార్హం. 2025లో జరగనున్న ఐక్యరాజ్యసమితి 80వ వార్షికోత్సవాలను వేదికగా చేసుకుని సంస్కరణల ఆచరణ కోసం నిర్దిష్ట చర్యలు రూపొందించేలా జి4 దేశాలు అంతర్‌ప్రభుత్వ చర్యలను వినియోగించుకోవాలని కమికావా అన్నారు. భద్రతా మండలి శాశ్వత సభ్యుల సంఖ్య 1965 నుండి నేటివరకు విస్తరించబడకపోగా మనదేశ ప్రయత్నాలకు చైనా ఎప్పటికప్పుడు మోకాలడ్డుతోంది. అణుశక్తిగా విస్తరిస్తున్న భారత్‌కు శాశ్వత సభ్యత్వంద్వారా ఉపఖండంలో భౌగోళిక రాజకీయాలలో లబ్ధిచేకూరుతుందని చైనా, దాని మిత్రదేశమైన పాకిస్థాన్‌లు భావించడం,ప్రపంచ ఆర్థికవ్యవస్థను అతలాకుతలం చేసిన కరోనాకల్లోలం తరువాతకూడా దేశంలోని 140 కోట్ల ప్రజలకు ఉచితవ్యాక్సిన్,అల్పాదాయ వర్గాలకు ఉచిత రేషన్ అందించి ఆర్థికప్రగతి వేగాన్ని సంరక్షించుకుంటూ ప్రపంచంలోనే ఆర్థికంగాఅత్యంత శక్తివంతమైన ఐదవ దేశంగా ఎదగడాన్ని చైనా జీర్ణించుకోలేకపోతోంది. అయితే ప్రపంచశాంతి కోసం అహర్నిశలు పాటుపడుతూ అన్ని దేశాలతో మైత్రీ సంబంధాన్ని కొనసాగిస్తూ వసుదైక కుటుంబ భావనతో చరిత్రలో ఏనాడూ కూడా ఇతరదేశాలపై దండెత్తని శాంతి కాముకమైన భారతదేశానికి ఐక్యరాజ్యసమితి భద్ర తా మండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించడం సముచితమే కాక ఐక్యరాజ్యసమితి గౌరవాన్నికూడా ఇనుమడింప చేస్తుంది. ●

# ఒకటవ తరగతికి ఆరేళ్ల నిబంధన అమలయ్యేనా?

గడప రఘుపతిరావు

ఆరేళ్లు నిండిన వారికే ఒకటో తరగతిలో అడ్మిషన్స్ ఇవ్వాలని కేంద్రప్రభుత్వం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు, కేంద్ర పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. 2024-25 విద్యాసంవత్సరం నుండి గ్రేడ్-1 లేదా ఒకటవ తరగతిలో అడ్మిషన్స్ పొందాలంటే చిన్నారులు తప్పని సరిగా ఆరుసంవత్సరాలు నిండిఉండాలని, అలాంటి వారికే అడ్మిషన్ ఇవ్వాలని పేర్కొంది. నూతన విద్యావిధానం, విద్యాహక్కు చట్టంలో ఉన్న ప్రొవిజన్స్ ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తప్పనిసరిగా అమలు చేయాలని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వాలు తమ పరిధిలో ప్రీస్కూల్ విద్యార్థులకు తగిన విధంగా బోధించే టీచర్లను తయారు చేయడానికి వీలుగా ప్రీస్కూల్ ఎడ్యుకేషన్‌లో రెండేళ్ల డిప్లొమా కోర్సును రూపొందించాలి. ఈ కోర్సును ఎస్‌సీఈఆర్‌టీ, డిస్ట్రిక్ట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్‌ల (డైట్) ద్వారా అమల్లోకి తీసుకురావాలని కేంద్రం సూచించింది. ఇప్పుడున్న 10+2 (10వ తరగతి+ ఇంటర్ విద్య) విధానం నుంచి జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం 5+3+3+4కు మారాలని రాష్ట్ర, కేంద్రపాలిత ప్రభుత్వాలకు కేంద్రంసూచిస్తోంది. మూడు నుంచి 8 సంవత్సరాల వయసు వరకు మొదటి స్టేజ్ ఉండాలని, దీనిలో మూడేళ్ల ప్రీ- స్కూల్, 1వ,2వ తరగతులు ఉండాలని, 8 నుంచి 11 సంవ త్సరాల వయసు వరకు రెండవ స్టేజ్ 3 మూడు నుంచి 5వ తరగతి ఉండాలని సూచించింది. 11 నుంచి 14 సంవత్సరాల వయసు వరకు మూడవ స్టేజ్ 6 నుంచి 8వ తరగతులు, 14 నుంచి 18 సంవత్సరాల వయసు వరకు నాల్గవ స్టేజ్ 9నుంచి12వ తరగతి వరకు ఉండాలని నూతన విద్యావిధానం సూచిస్తుంది. ఒకటవ తరగతిలో ప్రవేశం పొందగోరు పిల్లలకు ప్రారంభ దశలో



విద్యాభ్యాసాన్ని మెరుగుపరచడం జాతీయ విద్యావిధానం 2020లో కీలకమైన విషయంగా ఉంది. కొత్త విద్యా విధానం ప్రకారం పిల్లలు అభ్యసించే ప్రీ-స్కూల్ విద్యా భ్యాసం కూడా అధికారిక లెక్కల్లోకి వస్తుంది. పిల్లలందరూ ప్రీ-స్కూల్ ఎడ్యుకేషన్ పొందాలన్న లక్ష్యంతోనే 1వ తరగతికి ఆరేళ్లు నిండాలన్న నిబంధనను కేంద్రం తీసుకొచ్చింది. అంగన్‌వాడీలు, ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్, ఎన్‌జీవోలు నిర్వహించే ప్రీ స్కూళ్లలో వేటిలోనైనా మూడేళ్లపాటు పిల్లలు నాణ్యమైన ప్రీ-స్కూల్ విద్యను కచ్చితంగా పొందాలని కేంద్రం భావిస్తోంది. దీంతో పునాది బలంగా ఉంటుందని చెబుతోంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఢిల్లీ, రాజస్థాన్, ఒడిశా, తమిళనాడు లాంటి కొన్ని రాష్ట్రాల్లో 1వ తరగతి అడ్మిషన్‌కు కనీసం పిల్లలకు ఐదుసంవత్సరాలు ఉండాలని,కర్ణాటక, గోవాలో ఐదు సంవత్సరాల 10నెలలుగా ఉండాలనే నిబంధనలు పాటిస్తున్నాయి. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో ఇప్పటికే ఈ ఆరేళ్ల నిబంధన ఉంది. కేంద్రప్రభుత్వ సూచనల ప్రకారం ఈ రాష్ట్రాలు ఒకటో తరగతి అడ్మిషన్లకు కనీస వయసును ఆరు సంవత్సరాలకు పెంచాల్సి ఉంది. మరి ఈ రాష్ట్రాల్లో ఎప్పుడు అమల్లోకి తెస్తాయో చూడాలి. భారత జాతీయ విద్యావిధానం 2020ను భారత కేంద్ర మంత్రివర్గం 29 జులై 2020న ఆమోదించింది. ఈ విధానం ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు అలాగే గ్రామీణ, పట్టణ భారతదేశంలోని వృత్తిపరమైన శిక్షణకు సంబంధించిన సమగ్ర నివేదిక. ఈ విధానం 2030 నాటికి భారతదేశ విద్యావ్యవస్థను మార్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీని అమలుపై రాష్ట్రాలు, సంస్థలు, పాఠశాలలు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. భారతదేశంలో విద్య అనేది ఉమ్మడి జాబితాలో ఉంది కాబట్టి దీని అమలుపై రాష్ట్రాలు కూడా బాధ్యత వహిస్తాయి. భారతదేశం అంతటా ఒకే వయస్సును కలిగి ఉండటానికి 1వ తరగతిలో ప్రవేశానికి కనీస వయస్సును ఆరేళ్లకు మార్చాలని కేంద్రం తెలంగాణ, ఇతర 14 రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ 2024-25 విద్యాసంవత్సరంలో ఈ నిబంధన అమలు అవుతుందో లేదో చూడాలి. ●

# ప్రజావాక్కు



## త్వరగా పరిష్కరించాలి

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాల్లో ప్రతి సోమవారం ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తోంది. అయితే వారంలోఒక్కరోజు మాత్రమే అవకాశం ఉండడంతో రైతులు, ప్రజలు వారికున్న వినతులను అధికారులకు తెలియచేయడానికి అధిక సంఖ్యలో వస్తున్నారు. వీరు ఇచ్చిన దరఖాస్తులను తీసుకుని సంబంధిత అధికారులు త్వరగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. కావునా అధికారులు ప్రజావాణిలో వచ్చిన వినతులను స్వీకరించి త్వరగా క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించి ప్రజలు, రైతుల సమస్యలను పరిష్కరించాలి. అలాగే ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే వారందరికీ అధికారులు మంచినీటి సౌకర్యాలు, కూర్చోవడానికి తగిన ఏర్పాట్లు చేయాలి.

-వై.శ్రీలేఖరెడ్డి, హైదరాబాద్

## అగ్రదేశం మానవత్వం

గాజాలో పౌరుల ఆకలి ఆక్రందనలు, పసిపిల్లల ఆకలిఏడుపుల మధ్య అగ్రదేశం అమెరికా మానత్వం చూపింది. సి-130సైనిక రవాణా విమానంద్వారా ఆహార పొట్లాలు జారవిడిచింది. ఈపొట్లాల కోసం జనంఎగబడటం చూస్తే గుండె తరుక్కుపోతుంది. అందరికీ ఆహారం అందివ్వటమే లక్ష్యంగా అమెరికా నిర్ణయించింది. అందుకే మారుమూల ప్రాంతాలకు సైతంచాలా సులువుగాపోయేసి-130 విమానాలు ఉపయోగి స్తోంది. ఎవరూ ఆకలితో చనిపోకూడదు అనే విధంగా అమెరికా భారీ స్థాయిలో ఆహార పొట్లాలు జారవిడుస్తోంది. ఇది కొంచెంఉపశమనం కలిగించే చర్య అని భావించవచ్చు. మొత్తానికి ఇజ్రాయెల్ కాల్పులు జరుపకుంటే మేలు.

-కనుమ ఎల్లారెడ్డి, అమెరికా

## ప్రత్యామ్నాయం చూపాలి

ప్లాస్టిక్ మన జీవితాన్ని చిన్నాభిన్నం చేస్తుంది. వీధులు, మురికికాలువలు ప్లాస్టిక్ చెత్తతో నిండుతున్నాయి. ప్లాస్టిక్ భూమిలో కలవడానికి సుమారు వెయ్యి సంవత్సరాలు పడుతుంది. దీని మూలంగా నేలకాలుష్యం జరిగి భూగర్భ జలాలు విషపూరితం అవుతున్నాయి. ప్లాస్టిక్ వలన జరిగే హానిని ప్రభుత్వం,అందరూ గుర్తించి, హానికరం కాని ప్రత్యా మ్నాయాలు ప్రజలకు అందుబాటులో ఉంచాలి.

-ఎన్.అభిజిత్, హైదరాబాద్

## ఓటుకి నోటు నేరమే

సుప్రీంకోర్టు చట్ట సభల్లో సభ్యుల ప్రవర్తనపై కీలక తీర్పు వెలువరించింది. చట్టసభల్లో లంచం తీసుకొని ప్రశ్నలు వేయడం, ఓటు వేయడం లాంటి పనులు నేరం కిందకు వస్తాయని,ఈ విషయంలో ఎంపి,ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ లకు చట్టం నుండి ఎలాంటి మినహాయింపులు ఉండవని తేల్చిచెప్పింది. సభ్యులకు పార్లమెంట్ కల్పిస్తున్న ప్రత్యేక రక్షణలు వారిని అవినీతి సంబంధిత కేసుల నుండి రక్షించడానికి ఉద్దేశించినవి కావంటూ తెలిపింది. చట్టసభల్లో భయమూ, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా అభిప్రాయం తెలపడానికి రాజ్యాంగ సభ్యులకు ప్రత్యేక రక్షణ కల్పించడం జరిగింది. ఆహక్కుని అన్వయించి కొన్ని అవినీతి కార్యక్రమాలకు పాల్పడిన ఉదంతాలు అప్పుడప్పుడూ వెలుగు చూస్తున్నాయి. అందులో ముఖ్యమైనది లంచం తీసుకొని ప్రశ్నలు అడగడం.లేదా ముడుపులుతీసుకొని ఓటువేయడం. గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు కూడా ఈ ధోరణి పెరగడానికి ఒక కారణం.

-డా.డి.వి.జి. శంకరరావు, విజయనగరం

## రక్షణ ఏదీ?

నేడు ఇటు రాష్ట్రంలోనూ అటు దేశంలోనూ మహిళలకు రక్షణ లేకుండాపోయింది. దేశం నలుమూలలా ప్రతినిత్యం మహిళలు ముఖ్యంగా యువతులు బాలికలు కామాంధుల చేతుల్లో బలైపోతున్నారు. వరకట్న వేధింపులకు గురిచేసి ఎంతోమంది మహిళల చావులను, ఆత్మహత్యలుగా మార్చేస్తున్నారు. చట్టాలు ఎన్నివస్తే మాత్రం ఏమిలాభం? రాజకీయనాయకులు కొమ్ముకాయడం వల్ల నిందితులకు సరైన శిక్షపడకుండా తప్పించుకు తిరుగుతూ మరెన్నో దారుణలకు పాల్పడుతున్నారు. పోలీసు అధికారులు, న్యాయస్థానాలు మహిళలకు రక్షణ కల్పించే దిశగా అడుగులు ముందుకు వేయాలి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

## గురుకులాల్లో పోస్టులు భర్తీ చేయాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో గురుకులాలో ట్రైనీడ్ గ్రాడ్యుయేట్ టీచర్స్,పోస్టుగ్రాడ్యుయేట్‌టీచర్స్, లాంటి అన్నిపోస్టులకు అభ్యర్థులను ఎస్సీ,ఎస్టీ బిసిమైనారిటీ మహిళలు అన్ని కేటగిరిలుగా విభజించడం జరిగింది.కానీ కేవలం వికలాంగులపై వివక్షతతో అన్ని సబ్జెక్టుల వికలాంగుల పోస్టుల ఫలితాలను మాత్రం ఇంతవరకు ఇవ్వకపోవడం బాధాకరం. అన్ని రకాలైన బోధన ఉద్యోగాలను భర్తీ చేయ డం జరిగింది. కానీ వికలాంగుల సెలక్షన్ లిస్టు విడుదల కాలేదు.

-రాపాక రవీందర్, జనగామ

# నిరుద్యోగ సమస్యను పరిష్కరించలేమా?

ఎం.చిరంజీవి

గత కొన్నేళ్లలో ప్రజల్లో నిరుద్యోగం, నిరాశా, నిస్పృహలు గణనీయంగా పెరిగాయి. నిరుద్యోగం కారణంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నవారి సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. ప్రభుత్వం చెబుతున్నా లెక్కల మాట అటుంచితే వాస్తవంలో పరిస్థితి ఇంకా ఘోరంగా ఉంది. దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది.లక్షల్లో యువత ఉద్యోగాలకు సిద్ధమవుతున్నవేళ వారికి ఉద్యోగాలు దక్కట్లేదు. అదేవిధంగా నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. దేశంలో నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరుగుతుంటే, తెలంగాణలో నిరుద్యోగిత రేటు తగ్గుతుంది. కేంద్రప్రభుత్వం వెల్లడించినటువంటి నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో గణాంకాలు, తాజాగా సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ విడుదల చేసిన నివేదిక ఇదేవిషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. 2016-2019 మధ్యకాలంలో దేశంలో నిరుద్యోగుల ఆత్మహత్యలు 24 శాతం పెరిగినట్టు ఎన్సీ ఆర్బీ గణాంకాల ద్వారా వెల్లడైంది. దేశవ్యాప్తంగా నిరుద్యోగం కారణంగా 2018నుండి 2020 వరకు 9,140 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ సైతం రాజ్యసభలో తెలిపారు. 2014తో పోలిస్తే 2020లో నిరుద్యోగం కారణంగా ఆత్మహత్యలు 60 శాతం పెరిగాయి. 2014 నుంచి 2017వరకు నిరుద్యోగం కారణంగా ఆత్మహత్యలు పెద్దగా పెరగలేదు కానీ 2020లో ఈ సంఖ్య ఆకస్మాత్తుగా పెరిగింది. ఇది చాలా పెద్దమార్పు. 2020లో ఆత్మహత్యలు ఇంతలా పెరగడానికి గత సంవత్సరాల్లో ఎలాంటి మార్పు చోటు చేసుకున్నాయో పరిశీలించాలి. ఒక్క రోజులో ఉద్యోగం పోవడమో, లేదా రాకపోవడమో కారణంగా ఎవరూ ఆత్మహత్య చేసుకోరు. పరిస్థితులు మెల్లమెల్లగా విషమించి పరిస్థితులను భరించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు యువత. ఐదో ఎకనామీ దేశంగా దూసుకెళ్తున్న భారత్‌ను పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్య నిరుద్యోగ సమస్య. 2014 నుంచి నిరుద్యోగ సమస్య రికార్డుస్థాయిలో పెరిగిపోయింది. తాము అధికారంలోకి వస్తే సంవత్సరానికి ఒక కోటి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం ఎన్నికల్లో ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చినా ఆ ఊసే లేదు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో తమ



పార్టీకి ఓట్లు వేస్తే మరో అడుగు ముందుకేసి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. 2014లో నిరుద్యోగిత రేటు 5.44 శాతం ఉండగా 2017లో 5.44 శాతం వద్ద ఉన్న తర్వాత నాలుగేళ్లపాటు ఇదేవిధంగా నత్తనడకన కొనసాగింది. 2019 కొవిడ్ కారణంగా ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థగా తీవ్రంగా దెబ్బతింది. డిమాండ్ సప్లయ్ గొలుసు దెబ్బతినడం, కార్మికుల వలస ఇతర కారణాలరీత్యా 2020 నాటికి నిరుద్యోగ సమస్య ఎనిమిది శాతానికి పెరిగింది. 2021లో 2.02 శాతం పుంజుకొని 5.98 శాతానికి క్షీణించింది. ప్రస్తుత ఆర్థికసంవత్సరం త్రైమాసికంలో నిరుద్యోగిత రేటు ఏకంగా 12.76 శాతం నమోదైంది. మానవాభివృద్ధి నివేదిక ప్రకారం192దేశాల్లో నిర్వహించిన సర్వేల్లో ప్రపంచ దేశాల్లో ఐదో అతిపెద్ద ఆర్థిక దేశంగా ఎదుగుతున్న భారత్ ర్యాంకు నిరుద్యోగ ఆత్మహత్యల్లో 132కు పడిపోయింది. ఇక మన దాయాది దేశాల్లో పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉంది. నేపాల్ 143 ర్యాంక్, పాకిస్థాన్ 161వ ర్యాంకులో ఉన్న ఇదేమీ ఓదార్పునిచ్చే విషయం కానే కాదు. మన పొరుగు దేశాల లిస్టులో ఉన్న భూటాన్ 127వస్థానంలోను, బంగ్లాదేశ్ 129వస్థానాల్లో ఉండి మనకంటే ఎంతో బెటర్‌గా ఉన్నాయి. తాజా మానవాభివృద్ధి నివేదిక 2021-2023 చూస్తే మనదేశంలో నిరుద్యోగ సమస్య ఊహించని స్థాయికి చేరింది. నిరుద్యోగుల ఆత్మహత్యల్లో మహారాష్ట్ర ప్రథమ స్థానంలో ఉంది. దేశంలో రోజుకుపదిమంది నిరుద్యోగులు బలవన్మరణం చెందుతున్నారు. దేశంలో ప్రతిరోజు సంఘటన పదిమంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు కేంద్రం లోక్‌సభలో వెల్లడించింది. 2020 మార్చి 1 నాటికి ప్రభుత్వం శాఖల్లో 8,72,243 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పార్లమెంటులో వెల్లడించారు. పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానమిస్తూ 2018 మార్చి1నాటికి 6,83, 823ఖాళీ పోస్టులు, 2019 మార్చి 1 నాటికి 9,10, 153 ఖాళీలున్నాయన్నారు. అంటే రెండింటికి పొంతనలేని సమాధానాలు చెబుతుంది కేంద్ర ప్రభుత్వం. రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, యూనియన్ పబ్లిక్‌సర్వీస్ కమిషన్‌ల ఆధ్వర్యంలో 2018-19 నుంచి 2020-21 వరకు 2,65,468 ఖాళీలను మాత్రమే భర్తీ చేశారు. ఉద్యోగం కావాలనే సంకల్పంతో నిరుద్యోగులు కష్టపడి, ఒక ఉద్యోగాన్ని మనసులో ఫిక్స్ చేసుకొని, దాని కోసం కష్టపడి చదివి పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. అది రాకపోతే డిప్రెషన్‌లోకి వెళ్లిపోయి,చిన్న పనులు కూడా చేయలేని స్థితిలో ఉన్నారు. అలా కాకుండా చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవితాన్ని ప్రారంభించాలి తప్ప ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు మనసు నుండి తీసివేసి బతకడానికి బలంగా తయారు కావాలి. నిరాశ, నిస్పృహలో ఉన్న యువత ఎన్నిఒడిదుడుకులొచ్చినా దృఢ సంకల్పంతో వారు అనుకున్న గమ్యాలను చేరుతారు. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# దేశంలోనే తొలిసారి మత్స్యకారుల రాజకీయ పార్టీ


తమిళనాడులో ప్రారంభమైన మత్స్యకారుల పార్టీ ఎన్ఎంకె

## తమిళనాడులో ఎన్ఎంకె పేరుతో ప్రారంభం

## తడ జాలర్ల నేతకు స్థానం

**తడ, మార్చి 6 ప్రభాతవార్త:** భారతదేశ చరిత్రలోనే మత్స్యకారుల ఆధ్వర్యంలో ఒక రాజకీయ పార్టీ బుధవారం ప్రారంభించారు. తమిళనాడు, పాండిచ్చేరి, ఆంధ్రప్రదేశ్‌లలో జాలర్ల సంక్షేమం కోసం ఉద్యమాలు నడిపిన నాయకులు కలిసి నైదల్ మక్కల్ కచ్చి (ఎన్ఎంకె) పేరుతో ఆ రాజ కీయ పార్టీ ప్రారంభమైంది. చెన్నైలోని కాశీమేడు ఫిషింగ్ హార్బర్ వద్ద పార్టీ పేరును ప్రకటిం చారు. దీనికి అధ్యక్షులుగా తమిళనాడులో 40 ఏళ్లుగా ఉద్యమం చేస్తున్న కు.భారతిని ఎన్ను కున్నారు. 32 మంది ముఖ్య కమిటీలో తిరుపతి జిల్లా తడ మండలం పూడికుప్పానికి చెందిన ఆర్.శివాజీ కూడా ఉన్నారు. సుమారు 400 మంది ఈ పార్టీ ప్రారంభో త్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. తమిళ నాడులో 12 శాతం, ఏపీలో 13 శాతం ఉన్న మత్స్యకారులకు వారి జనాభా ప్రాతిపదికన ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా చట్టసభలలో ఎన్నికలకు సీట్లు ఇవ్వడం లేదని ఈ సందర్భంగా మత్స్యకార నాయకులు పేర్కొ న్నారు. ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేయడం లేదని, 2026లో జరిగే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతోందని చెప్పారు. ఇప్పటికే ఫిష్‌కాన్ సంప్రదాయ మత్స్యకార సంఘం, సముద్రతీర మత్స్యకారుల సంఘం, పులికాట్ జాలర్ల సంఘం వంటి పేర్లతో మత్స్య కారులు తమ సమస్యల కోసం ఆందోళనలు జరుపుతున్నారు. అయితే ఒక రాజకీయ పార్టీని తొలిసారిగా వారు స్థాపించుకున్నారు. సముద్ర తీరాలు, పులి కాట్ వంటి సరస్సు తీరాలతో పాటు వివిధ డ్యామ్‌లవద్ద నివాసాలు ఉండి మత్స్య సంప దను వేటాడి జీవించే వారు మత్స్యకా రులుగా ఉన్నారు. వీరిని తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాలకు చెందిన గ్రామాల్లో పట్టపు వారుగాను, కృష్ణా, గుంటూరు వంటి జిల్లాలలో పల్లెకాపులుగాను, విజయ నగరం, విశాఖపట్నం, శ్రీకాకుళంతీరప్రాంతాల్లో ఉన్న వారిని జాలరిగాను, విజయవాడ, శ్రీశైలం తదితర డ్యామ్‌ల పక్కన ఉన్నవారిని గంగ పుత్రులుగాను, రాయలసీమ జిల్లాలలో బెస్త లుగా పేర్కొంటున్నారు. అదేవిధంగా తమిళ నాడు, పాండిచ్చేరి తదితర సముద్ర తీర గ్రామాల మత్స్యకారులు సైతం కొన్ని వేల మంది ఉన్నారు. వీరంతా సంఘటితమై తమ హక్కులు కాపాడుకునే దిశలో పటిష్టంగా రాజకీయ పార్టీ వ్యవహరిస్తుందని ఎన్ఎంకె పార్టీ అధ్యక్షుడు కు.భారతి స్పష్టం చేశారు.



## సిలిండర్లు పేలి ఐదుగురు సజీవదహనం

**లక్నో, మార్చి 6:** హతా హర్షురత్ సాహెబ్ వార్డులోని ఇంట్లో రెండు సిలిండర్లు పేలడంతో ఐదుగురు వ్యక్తులు సజీవ దహనం కాగా మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. కాకోరి పట్టణంలోని హజరత్ సాహెబ్ వార్డులో ఈ ప్రమాదంజరిగింది. ఎసిపి షకీల్ అహ్మద్ మాట్లా డుతూ ఇంట్లో వివాహ వార్షికోత్సవం జరుగుతు న్నదని, ఆదే సమయంలో ఈప్రమాదం జరిగిం దన్నారు. ముషీర్, ఆతనిభార్య హసన్‌భానో, బావమరిది అంజద్, ఇద్దరు కుమార్తెలు ఉమా, హినా, మేనకోడలు రైయా, కుమార్తె బబ్లు మరికొందరు ఆసమయంలో ఇంట్లోనే ఉన్నారన్నారు. విద్యుదా ఘాతం వల్లనే పక్కనే ఉంచిన సిలిండర్లుపేలినట్లు గుర్తించామన్నారు. ఇంటిపైకప్పు సైతం కూలిపో యిందని, మరో నలుగురు తీవ్ర గాయాలపాలయినట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక వాహనాలు ఆప్రాంతానికి రప్పించామని, మంటలను ఆర్పివేసినా ఐదుగురు మంటల్లో ఆహుతి అయ్యారని పోలీసులు తెలిపారు.



## అమేథీ నుంచే లోక్‌సభ బరిలో రాహుల్ గాంధీ!

**ఉత్తరప్రదేశ్, మార్చి 6:** రాబోయే లోక్‌సభ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో రాజ కీయ పార్టీలన్నీ తమ అభ్యర్థులను ఫైనల్ చేసే పనిలో నిమగ్నమయ్యాయి. ఇప్పటికే బీజేపీ బిజెపి 195 మందితో కూడిన అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేయగా. ఇండియా కూటమి సీట్ల విషయంలో చర్చలు జరుపు తోంది. ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఉత్తరప్రదేశ్ అమేథీ లోక్‌సభ నియోజక వర్గం నుంచి పోటీ చేయడం దాదాపు ఖరా రైంది. అయితే గత కొన్ని రోజులు ఉంచి హాట్ టాపిక్‌గా మారింది. తన కంచుకోట అమేఠీ నుంచి పోటీ చేస్తే కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ కూడా ఆమెథీ నుంచి పోటీ చేస్తుంది. కాగా, ఆమేఠీ స్థానం కాంగ్రెస్‌కు కంచుకోట.1967లో ఆస్థానం ఏర్పడినప్పటి నుంచి 2019దాకా కాంగ్రెస్ అభ్యర్థులే అక్కడ విజయం సాధిస్తూ వచ్చారు. సంజయ్ గాంధీ రెండు సార్లు, రాజీవ్ గాంధీ మూడు సార్లు, సోనియా గాంధీ ఒకసారి పోటీ చేస్తూ గెలిచారు. కానీ 2019 ఎన్నికల్లో మాత్రం స్మృతి ఇరానీ చేతిలో ఓడిపోయారు. అయితే 2014 ఎన్నికల్లో మాత్రం స్మృతి ఇరానీ ఓటమి పాలయ్యారు ఇప్పుడు 2024లో రాహుల్ ఇక్కడి నుంచి బరిలోకి దిగితే పోటీ రసవత్తరంగా ఉండబోతోంది.

# నిందితుడి ఆచూకీ చెప్తే రూ. 10 లక్షల రివార్డు: ఎన్ఐఎ

## రామేశ్వరం కెఫే పేలుడు కేసు




**బెంగళూరు, మార్చి 6:** బెంగళూరు కేఫ్ బాంబు పేలుడు కేసులో ఎన్ఐఎ దర్యాప్తు వేగవంతం చేసింది. ఇందులో భాగంగా బుధవారం కీలక ప్రకటన చేసింది. నిందితుడి ఫొటోను విడుదల చేసిన అధికా రులు.. అతడి ఆచూకీ చెప్పిన వారికి రూ.10 లక్షల నగదు రివార్డును ప్రకటించింది. ఈ మేరకు జాతీయ దర్యాప్తు సంస్థ అధికారిక 'ఎక్స్' ఖాతాలో పోస్ట్‌చేసింది. సమాచారం చెప్పినవారి వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చింది.మార్చి 1న బెంగళూరులోని రామేశ్వరం కేఫేలో పేలుడు ఘటన యావత్ దేశాన్ని కలవర పెట్టిన విషయం తెలిసిందే. ఈ కేసును జాతీయ దర్యాప్తు సంస్థ -ఎన్ఐఎకు అప్ప గిస్తూ కేంద్ర హోంశాఖ నిర్ణయం తీసుకుంది. ఈ కేసులో నిందితుడు ఆర్‌డీఎక్స్ ఉపయోగించాడని నిపుణులు గుర్తించారు.

నిందితుడు ఏ మార్గంలో కెఫేలోకి వచ్చాడు, బాంబు అమర్చిన తరువాత ఎలా వెళ్లాడు? అనే అంశంపై సిసిటివి దృశ్యాల ఆధారంగా పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేస్తున్నారు.

కెఫేలో అనుమాన స్పదంగా తిరుగుతూ రవ్వ ఇడ్లీ తిని తన చేతిలోని పేలుడు పదార్థాలున్న సంచిని అక్కడ పెట్టి హడావుడిగా వెళ్లిన నిందితుడి సిసి కెమెరా చిత్రాలను పోలీసులు విడుదల చేశారు. ఇందు కోసం ఐదు కిలోమీటర్ల పరిధిలోని 300 సిసి కెమెరాల చిత్రాలను విశ్లేషించారు. తెల్లటోపీ ధరించిన వ్యక్తి సంచి ఉంచే వేళ చేతికి గ్లవ్స్ ధరించి ఉన్నట్లుగా గుర్తించారు. వైట్‌ఫీల్ -కుందేనహళ్లి మధ్య బిఎంటిసి బస్సులో ప్రయాణించిన సిఎంఆర్‌టి బస్టాప్‌లో దిగి కెఫేకు వచ్చాడని తేలింది.

# ఢిల్లీ సరిహద్దుల్లోకి తరలివస్తున్న రైతులు

## డిమాండ్ల సాధనకోసం మళ్లీ నిరవధిక ఆందోళన

## భద్రత కట్టుదిట్టం-పారామిలిటరీ దళాల మొహరింపు



**న్యూఢిల్లీ, మార్చి 6:** ఢిల్లీసరిహద్దుల్లో రైతులు తమ ఆందోళనను తీవ్రతరంచేసారు. గిట్టుబాటుధరకు చట్టభద్ధత కల్పించడంలోను, ఆందోళనల్లో చనిపోయిన రైతు కుటుంబాలను ఆదుకోవడంలోకానీ, రైతులపై నమోదుచేసిన కేసులను ఎత్తివేయాలన్న డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోవడం, దీక్షలుచేపట్టిన మలివిడత ఆందోళ నల్లో కూడా ఇద్దరు రైతులు చనిపోవడం, ప్రభుత్వంనుంచి కనీస స్పందన రాకపోవడం వంటి అంశాలపై రైతులు నిరవధిక ఆందోళ నకు పూనుకున్నారు. హర్యానా సరిహద్దుల్లోని సింఘు వద్దకు రైతులు పెద్దసంఖ్యలో చేరుకుంటున్నారు. టిక్రి, సింఘు, ఘాజిపూర్ సరిహద్దుల్లో భద్రతను పెంచుతున్న పోలీసులకు రైతుల ఆందోళన సవాల్‌గా మారింది. ప్రయాణీకులకోసం వాహనాలకోసం తాత్కా లికంగా బారికేడ్లను తొలగించామని, అయితే మళ్లీ అక్కడ ఏర్పాటు చేయాల్సి న అవసరం ఉత్పన్నం అవుతున్నదని పేర్కొన్నారు. రైతుల ఆందోళనల దృష్ట్యా సరిహద్దులన్నింటివద్ద కూడా పారామిలిటరీ సిబ్బందిని రప్పించారు. రైళ్లు, బస్సుల్లో కూడా రైతులు అక్కడకు చేరుకుంటుండటంతో పోలీసులకు భద్రత సవాల్‌గా మారింది. ఇప్పటికే ఢిల్లీసరిహద్దుల్లో సెక్షన్ 144ను అమలుచేస్తున్నారు. ఐఎస్‌బిటి, కాశ్మీరీగేట్, ఆనంద్‌విహార్, సారాయ్‌కాలే ఖాన్ గేట్లవద్ద మరింతగా బందోబస్తు ఏర్పాటుచేసారు.

కిసాన్ మజ్దూర్‌సభ, సంయుక్త కిసాన్‌మోర్చా రెండు సంఘాలు కూడా దేశవ్యాప్తంగా కిసాన్ ర్యాలీకి పిలుపునిచ్చాయి. అంతేకాకుండా దేశం లోని రైతులు రైతు సంఘాల నాయకులు ఢిల్లీకి రావాలనికోరారు. రైతునాయకులు సర్వాన్‌సింగ్ పంధేర్; జగ్‌జీత్‌షింగ్ ధల్లేవాల్‌లు ప్రస్తుతం ఈ ఆందోళనను పర్యవేక్షిస్తున్నారు. ఈనెల 10వ తేదీ రెండు గంటలపాటు రైల్‌రోకో ఉద్యమాన్ని కూడా నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. సెక్యూరిటీ సిబ్బందికి, రైతులకు మధ్య జరిగిన ఘర్షణలో 21 ఏళ్ల యువరైతు మరణించాడు. దీనిపై కోపో ద్రిక్తులైన రైతులు భారీ ఎత్తున నిరసనకు దిగారు. పంజాబ్ హర్యానా సరిహద్దుల్లోని కన్నౌరి సరిహద్దుల్లో ఈసంఘటన చోటుచేసుకుంది. ఇపుడు ఛలోఢిల్లీ మార్చ్‌తో రైతులందరూ ఢిల్లీ సరిహద్దుల్లోకి భారీ సంఖ్యలో తరలివస్తున్నారు.

## యూరప్ దేశాలను వణికిస్తున్న పారెట్ ఫీవర్



**డెన్మార్క్, మార్చి 6:** యూరప్ దేశాల్లో నివసించే వారిపై పారెట్ ఫీవర్ తీవ్ర ప్రభావం చూపు తోంది. 2023 ప్రారంభంలో విధ్వంసం సృష్టిం చిన ఈ వ్యాధి, ఇప్పుడు 2024 ప్రారంభంలో ఐదుగురి ప్రాణాలను బలిగొంది. గత యేడాది ఆస్ట్రియాలో 14 పారెట్ ఫీవర్ కేసులు నమోదయ్యాయి. తాజాగా మరో నాలుగు కేసులు నమోదయ్యాయి. ఫిబ్రవరి 27 నాటికి డెన్మార్క్‌లో ఈ అంటువ్యాధికి సంబంధించిన 23 కేసులో నిర్ధారింతమయ్యా యని ప్రపంచ ఆరోగ్య సంస్థవెల్లడించింది. డెన్మార్క్‌లో ఒక వ్యక్తిలో ఈ వ్యాధి కనిపించింది. ఈ యేడాది ఇప్పటికే జర్మనీలో ఐదు కేసులు నమోద య్యాయి. యుఎస్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ తెలిపిన వివరాల ప్రకారం పెంపుడు జంతువులు లేదా అడవి పక్షు లతో అనుబంధం కలిగిన వారే అధికంగా ఈ వ్యాధి బారిన పడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది.

# అంగన్‌వాడీ,ఆశా కార్యకర్తల వేతనాలు పెంపు

## ఎన్నికలముందు మమత కానుక

**కోల్‌కత్తా, మార్చి 6:** రాష్ట్రంలోపనిచేస్తున్న అంగన్‌వాడి, గుర్తింపుపొందిన సామాజిక ఆరోగ్య కార్యకర్త ఆశా వర్కర్లకు జీతాలను పెంచుతున్నట్లు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించారు. ప్రస్తుతం ఆరువేల రూపాయలు వేతనం పొందుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలు ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి మరో 500 రూపాయలు అదనంగా పొందుతారని ప్రకటిం చారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు మమతా బెనర్జీ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమంపై ఫోకస్ పెంచారన దానికి ఈ వేతనాల పెంపు కూడా ఒకటి అని చెప్పాలి.

అలాగే ఆశా అంగన్‌వాడి సామాజిక ఆరోగ్యకార్యకర్తల వేతనాలుకూడా ఏప్రిల్‌నుంచి 750 రూపాయలు పెరుగుతాయనిప్రకటించారు. సమాజంలో ఎంతో విశిష్ట సేవలందిస్తున్న వారి సంక్షేమం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని, ప్రభు త్వానికి వారు ఎంతో మద్దతిస్తున్నారని మమతా బెనర్జీ వెల్లడించారు.

## ల్యాండింగ్‌లో కూలిపోయిన ట్రైనర్ విమానం

### ట్రైనీ పైలట్‌కు తీవ్ర గాయాలు

**గుణ(ఎంపి), మార్చి 6:** మధ్యప్రదేశ్‌లోని గుణ ప్రాంతంలో ట్రైనర్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజన్ లోపంతో కుప్పకూలిపోయింది. దీనితో శిక్షణ పొందుతున్న పైలట్ తీవ్ర గాయాలపాలయింది. నీముచ్‌నుంచి బయలుదేరిన ఈ విమానం గుణప్రాంతంలో కూలిపోయింది. చైమ్స్ ఏవియేషన్ అకాడమి విద్యార్థిని అయిన పైలట్ గుణ ఏరోడ్రోమ్‌లో అత్యవసర ల్యాండింగ్‌కోసం ప్రయత్నించింది.

అయితే ఇంజన్‌లోపం ఉందని తక్షణమే దిగిపోవాల్సి న అవసరం వచ్చిందని కూడా పైలట్ సంకేతలాచ్చింది. ల్యాండింగ్ అవుతున్న సందర్భంలోనే విమానం కూలిపోయిందని అధికారులు తెలిపారు. తీవ్ర గాయాలపాలయిన పైలట్‌ను గుణలోని జిల్లా ఆసుపత్రిలో చికిత్సకు చేర్పించారు.

# 'సూపర్ ట్యూజ్‌డే' ప్రైమరీల్లో బైడెన్, ట్రంప్ హవా



**వాషింగ్టన్, మార్చి 6:** అమెరికాలో రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్, జో బైడెన్ మధ్య పోరు దాదాపు ఖాయమైనట్లు కనిపిస్తోంది. ఈ మేరకు తాజాగా జరిగిన ఆయా పార్టీల ప్రైమరీల్లో ఇరువురు భారీ గెలుపును నమోదు చేశారు. 'సూపర్ ట్యూస్‌డే ప్రైమరీల' పేరిట మంగళవారం 15 రాష్ట్రాలు, ఒక టెరిటరీలో ప్రైమరీ లేదా కాకస్ ఎన్నికలు జరిగాయి. రిపబ్లికన్ పార్టీలో డొనాల్డ్ ట్రంప్ ఒక్క వెర్మొంట్ మినహా అన్ని రాష్ట్రాల్లో గెలుపొందారు. వెర్మొంట్‌లో ఆయన ప్రత్యర్థి నిక్కీ హేలీ విజయం సాధించారు. తాజా ఫలితాల నేపథ్యంలో ఆమె పోటీ నుంచి వైదొలగాల్సి న పరిస్థితి ఏర్పడింది. మరోవైపు డెమోక్రాటిక్ పార్టీలో అధ్యక్షుడు జో బైడెన్ మంగళవారం జరిగిన దాదాపు అన్ని ప్రైమరీల్లో గెలుపొందినట్లు వెల్లడైంది. ఒక్క సమోవా టెరిటరీలో మాత్రం జేసన్ పామర్ చేతిలో ఆయన ఓడిపోయారు. అయితే లాంఛనంగా పార్టీ తరపున నామినేషన్ పొందడానికి ట్రంప్ ఈ నెల 12 వరకు, బైడెన్ 19 వరకు నిరీక్షించాల్సి ఉంది. రిపబ్లికన్ పార్టీలో అధ్యక్ష అభ్యర్థిత్వానికి ఎంపిక కావడానికి 1,215 మంది ప్రతినిధుల మద్దతు కావాల్సి ఉంటుంది.

సూపర్ ట్యూస్‌డేకు ముందు హేలీ ఖాతాలో 43 మంది, ట్రంప్ ఖాతాలో 244 మంది ఉన్నారు. తాజా ఫలితాల తర్వాత తన మద్దతుదారులను ఉద్దేశించి ట్రంప్ మాట్లాడారు. తాను అధ్యక్షుడిగా ఉన్న సమయంలో దేశ సరిహద్దులు భద్రంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. పరోక్షంగా అక్రమ వలసలపై విరుచుకుపడ్డారు. తాను మళ్లీ గెలిస్తే ఇంధన రంగంలో దేశాన్ని స్వయంసమృద్ధిగా మారుస్తానని హామీ ఇచ్చారు.

మరోవైపు బైడెన్ తన హయాంలో జరిగిన అభివృద్ధిని మద్దతుదారులకు వివరించారు. ఉద్యోగాల కల్పన, ద్రవ్యోల్బణం, మాదక ద్రవ్యాల నియంత్రణ, తుపాకీ విష సంస్కృతిని అరికట్టడం వంటి అంశాల్లో గణనీయ పురోగతి సాధించామని చెప్పారు. ట్రంప్ అధికారంలోకి వస్తే దేశ తిరిగి చీకటి రోజుల్లోకి జారుకుంటుందని పేర్కొన్నారు. ఆయన వల్ల అమెరికా ఉనికికి ముప్పు వాటిల్లినందునే నాలుగేళ్ల క్రితం తాను పోటీకి దిగాల్సి వచ్చిందని తెలిపారు.

BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(15-03-24) అమలాపురం - మైన్ రోడ్; P5T2GOL5985243, 6286117, 6355034, 6394044, 6403740, 6414314, 6415024, 6424724. అనకపల్లి - భార్గవి ప్లాజా; P570SGL6282534. అనంత్‌పూర్ - సుభాష్ రోడ్; P567SGL6351171, 6448063, 6470770, 6471490, 6490208, 6498097. భీమవరం - ప్రకాష్ చౌక్; P519SGL6273623, 6367860, 6489650. చీరాల - సంత బజార్; P6R9SGL6334320, 6403817, 6403514, 6479258. విజయవాడ - అజీత్ సింహ్ నగర్; PLB9SGL6092815, 6275156, 6285941, 6290760, 6309281, 6309438, 6343935, 6416531, 6446040, 6446487, 6507889. విజయవాడ - భవానీపురం; PMB1SGL5742757; 5826254, 5825980, 5830306, 5830255, 6006244, 6127275, 6240047, 6392514, 6444531, 6443174, 6473204, 6512141. విజయవాడ - చిట్టి నగర్; PMB3SGL6286599, 6286432, 6286394, 6295521, 6323253, 6346818, 6368121, 6373606, 6401531, 6404238, 6412519, 6415132, 6423619, 6437367. (16-03-24) గాజువాక; P5N7GOL5498224, 5746950, 6414301. గుంటూర్ - అరుండేల్‌పేట్; P443SGL6411931. గుంటూర్ - కొత్తపేట; P73FSGL6435584, 6435730, 6435461, 6491129. జంగారెడ్డిగూడెం - ఏలూరు మైన్ రోడ్; PU29SGL6305668, 6316081, 6332557, 6353443, 6352908, 6358720, 6390565, 6402289, 6411671, 6423308, 6425887, 6423122, 6435874, 6433540, 6437553, 6451893, 6498947, 6508853. కాకినాడ - జగన్నాయిక్‌పూర్; P469SGL6374276, 6444664, 6489251, 6513221. (18-03-24) నంద్యాల్ - శ్రీనివాస్ నగర్; P4J5SGL6351505, 6366541, 6412412, 6498066, 6507868. నరసారావుపేట - అరుండేల్‌పేట్; P6W7SGL6323105, 6323058, 6361525, 6360362, 6375939, 6375634, 6445573, 6445781. నెల్లూరు; P468SGL6446882. నెల్లూరు - కనకమహల్ సెంటర్; P19IGOL6334145, 6407330, 6433139, 6436316, 6453052, 6453014, 6453259, 6490971. నెల్లూరు - వేదయపాలెం; PXB5SGL6333083, 6332912, 6414721, 6480029, 6498871, 6510429, 6510202, 6510617. వైజాగ్; P408GOL6013875, 6085192, 6139091, 6351753, 6351779, 6351997, 6352098, 6361489, 6360513, 6385814, 6382627, 6393580, 6393061, 6393681, 6393584, 6393705, 6405163, 6427788, 6442644, 6445043, 6470248, 6471233, 6501276, 6501564. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90SGL6188342, 6277150, 6351714, 6378821, 6433833, 6436690. వైజాగ్ - డాబాగార్డెన్స్; PI55SGL6413415. వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL6278799, 6336296, 6351259, 6393834, 6428509. (19-03-24) విజయవాడ - ఎలూరు రోడ్; PMB2SGL6480297, 6480226. విజయవాడ - గవర్నర్‌పేట్; PMB7SGL5875942, 6402382, 6414380, 6415064, 6492899. విజయవాడ - గురునానక్ కాలోనీ; PA76SGL6368552, 6453452. విజయవాడ - ఇబ్రాహింపట్నం; PMB6SGL5967298, 6354296, 6359376, 6479830, 6511505. వైజాగ్ - గోపాలపట్నం; PB91GOL5780592, 5782967, 5782609, 5887527, 6094881, 6216149, 6216103, 6282473, 6319123, 6323349, 6323561, 6328120, 6374028, 6373972, 6374098, 6414373, 6435359, 6498851. వైజాగ్ - హెచ్‌బీ కాలనీ; PI58GOL5896193, 6359224, 6425416. వైజాగ్ - కంచర పాలెం; PI54SGL6318028, 6392402, 6393322, 6416328, 6438894, 6435362, 6442980. (20-03-24) రాజమండ్రి - దేవీ చౌక్; P467SGL6297894, 6305209, 6326554, 6375264, 6383599. రాయచోటి - బంగ్లో రోడ్; P6Y3SGL6383328, 6422645, 6436451. శ్రీకాకుళం - రామలక్ష్మణ జంక్షన్; P525GOL6059510, 6354356, 6443193. శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PX96SGL6385585, 6392679, 6499157, 6509443. శృంగవరపు - కోట; P25WSGL6197322, 6332829, 6366911, 6500093, 6499250. సూళ్లూర్‌పేట - పాండు రంగ స్ట్రీట్; PT47SGL6336348, 6346330, 6386379, 6404259, 6437267, 6445246, 6491789, 6491628, 6512119. (21-03-24) తాడిపత్రి - యల్లనూర్ రోడ్; P6F5GOL6314084, 6432675. తణుకు; P6I4SGL6282814, 6325647, 6490585. తెనాలి - గాంధీ చౌక్; P5L0SGL6384781, 6498742. తిరుపతి - కొర్లగుంట; PNB1SGL6191359, 6375164, 6386214, 6446318, 6446027. తిరుపతి - ఆర్‌సీ రోడ్; PNB2SGL6158994, 6373906. తిరుపతి - తిలక్ రోడ్; PMB9GOL5515849. (22-03-24) విజయవాడ - మొఘల్‌రాజ్‌పురం; P409GOL5342171, 5556374, 5637523, 5955527, 6052791, 6247314, 6377922, 6451779, 6470384. విజయవాడ - రామవరపాడు; PMB5SGL5896544, 6444465. విజయవాడ - సత్యనారాయణపురం; PMB4SGL5860471. వైజాగ్ - కూర్మన్నపాలెం; PI57SGL6276935, 6297094, 6317200, 6325324, 6335896, 6358488, 6391719, 6393739, 6394005, 6394151, 6394050, 6404329, 6404230, 6412346, 6426819, 6436931, 6432812, 6452173, 6511322. వైజాగ్ - మధురవాడ; PI93SGL6268268, 6324061, 6448529. వైజాగ్ - మర్రిపాలెం; PI94SGL6358852, 6442659, 6442968, 6480378. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL6296498, 6299689, 6308361, 6385009, 6414408, 6424967, 6424212, 6424748, 6437099. (23-03-24) కడప - భాగ్యనగర్ కాలనీ; P583SGL6305985, 6306236, 6382648. ఏలూరు - వసంత్ మహల్ స్ట్రీట్; P566SGL6299522, 6306815, 6390699, 6509020. గుడివాడ; P563SGL6282590, 6377653, 6374453, 6392074, 6437222, 6499495, 6499359. కాశీబుగ్గ - కేటీ రోడ్; P6X9GOL6413567. కర్నూల్ - గాంధీ నగర్; P482SGL6470168, 6492493, 6502481. మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కిల్; P6Q8GOL6106320, 6316007, 6326879, 6473121. (25-03-24) తిరుపతి; P442GOL5790638, 6502187. తిరుపతి - బైరాగి పట్టెడ; PMB8SGL5600906, 5954349, 6062026, 6068018, 6247374, 6351544, 6366055, 6365751, 6365689, 6369821, 6435121, 6504431, 6504660, 6504350, 6504568, 6504732. వైజాగ్ - పాత గాజువాక; PB47GOL5253960, 5262573, 6337785, 6337962, 6366383, 6366014, 6368422, 6437883, 6443384, 6498506. వైజాగ్ - పెద్దవాల్తైర్; PI56SGL6121300, 6305391, 6366750, 6376386, 6437510, 6438602, 6489195. వైజాగ్ - పెందుర్తి; PI92GOL5429679, 5447592, 5477039, 5599926, 5789608, 5845294, 5957773, 5964481, 5985812, 6017615, 6028028, 6177739, 6206364, 6237241, 6238001, 6237426, 6284442, 6291402, 6323945, 6335651, 6365627, 6365811, 6374921, 6393137, 6414421, 6418168, 6428206, 6427258, 6422819, 6433260, 6433323, 6443822, 6481587, 6498862, 6510993, 6512128, 6507834. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL6147773; 6177842, 6327551, 6360908, 6393432, 6422861, 6436736, 6470678, 6470853, 6470777, 6490980, 6510698. (26-03-24) ఒంగోలె అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; P564SGL6156948, 6295225, 6325909, 6386636, 6445790. పీలేరు - కడప రోడ్; P6U9SGL6472051. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PW04GOL5954210, 6322953, 6368768, 6384261, 6412181, 6470909, 6480773. విజయనగరం - పోర్ట్ ఏ జీ రోడ్; P470GOL5683405, 5754598, 5754711, 5831169, 6023099, 6106770, 6242280, 6251307, 6251120, 6274904, 6295497, 6323814, 6325461, 6386607, 6390954, 6402992, 6403131, 6427076, 6446157, 6448267, 6446344, 6472192, 6472332, 6473426, 6490741.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి కారుమూరి

అత్తిలి – మార్చి 6( ప్రభాత వార్త ):పేదల వైద్య అవసరాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు వైఎస్సార్సీపీ కార్యాలయంలో మంత్రి కారుమూరి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ వైద్యసేవలు రూ. 25 లక్షలకు పరిమితి పెంచడమే కాకుండా అనారోగ్య కారణంగా అత్యవసర పరిస్థితులు ఏర్పడిన సందర్భాల్లో ప్రైవేటు ఆస్పత్రుల్లో చేయించుకున్న వైద్య ఖర్చులకు సైతం ప్రభుత్వం భరోసా ఇస్తుందని అన్నారు. పేదల వైద్యానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేస్తూ ఖర్చుకు వెనకాడడం లేదని స్పష్టం చేశారు. తణుకు నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన బాధిత కుటుంబసభ్యులకు వివిధ వైద్య ఖర్చుల నిమిత్తం 7 చెక్కుల రూపంలో రూ. 18.72 లక్షలు ప్రభుత్వం మంజూరు చేయగా అందచేశామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ఇరగవరం మండల అధ్యక్షులు కొప్పిశెట్టి దుర్గాప్రసాద్, ఇల్లింద్రపర్రు సొసైటీ అధ్యక్షుడు మల్లిరెడ్డి నాగార్జున, తణుకు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పొట్ల సురేష్,



మాజీ కౌన్సిలర్ తానేటి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## మహిళా హక్కుల పోరాటాల ప్రతిఫలమే

## మహిళా దినోత్సవ ఆవిర్భావం : ఎస్పి ప్రశాంతి వెల్లడి

### -ఏలూరులో మహిళ పోలీసు ఉద్యోగులను సత్కరించిన ఎస్పీ ప్రశాంతి

ప్రభాతవార్త–ఏలూరు : అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఒక కార్మిక ఉద్యమం నుంచి పుట్టుకొచ్చిందని, ఎంతోమంది మహిళలు తమ హక్కుల కోసం చేసిన పోరాటాల ఫలితమే మహిళా దినోత్సవ ఆవిర్భావానికి నాని పలికిందని ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి స్పష్టం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏలూరు జిల్లా ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయంలో గల సమావేశ మందిరంలో మహిళా ఉద్యోగస్తులు, మహిళా పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించి ఏలూరు జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళ పోలీస్ అధికారులకు, మహిళా ఉద్యోగులను ఎస్పీ దృశ్యాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రశాంతి మాట్లాడుతూ 1908లో న్యూయార్క్ సిటీకి చెందిన 15 వేల మంది మహిళలు తమకు పని గంటలను తగ్గించాలని, పురుషులతో సమానమైన జీతాన్ని ఇవ్వాలని, ఓటు వేసే హక్కును కల్పించాలని కోరుతూ ప్రదర్శనలు నిర్వహించారన్నారు. అలా తొలిసారిగా 1911లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించుకున్నారన్నారు. ఆస్టియా,



డెన్మార్క్, జర్మనీ, స్విట్జర్లాండ్, అమెరికా ఇలా ఎన్నో దేశాల్లో ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రారంభమైందని వివరించారు. దీంతో ఐక్యరాజ్యసమితి 1975వ సంవత్సరంలో ఈ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం ప్రారంభించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి జి స్వరూపారాణి, పోలీస్ ప్రధాన కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగినులు, మహిళా సబ్ ఇన్స్పెక్టర్లు, మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు అధికారులు సిద్ధం కావాలి

## కలెక్టర్ వెంకటేష్ పిలుపు -సాధారణ ఎన్నికలకు త్వరలో నోటిఫికేషన్

ప్రభాతవార్త–ఏలూరు : ఓటర్ల జాబితాలో మార్పుల క్లెయిమ్ లను రెండు రోజుల్లో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అదికారులు, తహశీల్దార్లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ త్వరలో సాధారణ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉన్నందున, ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపులకు సంబంధించి దరఖాస్తులను రెండు రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో సాధారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట ప్రణాళిక రూపొందించుకోవాలని అధికారులందరూ ఎన్నికల నిర్వహణపై పూర్తి సన్నద్ధతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఓటర్ల జాబితాలో మార్పులపై అందిన దరఖాస్తులను నిర్దేశించిన సమయంలోగా



పరిష్కరించాలన్నారు. పేర్ల తొలగింపు పై అందిన దరఖాస్తులను ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల ననుసరించి పూర్తి స్థాయిలో విచారణ చేసిన తరువాత మాత్రమే పరిష్కరించాలన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, వాటిలో కనీస ప్రాథమిక సదుపాయాలు పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాము సందర్శించిన పోలింగ్ కేంద్రాల జాబితా వివరాలను సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల సిబ్బందికి ఎన్నికల నిర్వహణ ప్రక్రియపై పూర్తిగా అవగాహన కలిగేలా శిక్షణ అందించాలన్నారు. బ్యాలెట్ బాక్స్ లు భద్రపరిచేందుకు అవసరమైన స్ట్రాంగ్ రూమ్ లు, ఓట్ల లెక్కింపు కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ల ముద్రణ పూర్తి చేసి, ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బంది వారి ఓటుహక్కు వినియోగించుకునేందుకు సంబంధిత శాఖల అధికారుల ద్వారా పంపిణీ చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనపై ప్రజలెవరైనా సి–విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, సి–విజిల్ యాప్ వినియోగంపై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. ఓటర్ల జాబితా సవరణపై ఆన్లైన్ లో అందిన ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. జెసి బి.లావణ్య వేణి, డిఆర్ఓ డి.పుష్పమణి, జడ్పీ సిఈఓ కె. సుబ్బారావు, కలెక్టరేట్ ఏవో కె.కాశీ విశ్వేశ్వరరావు ప్రభృతులు పాల్గొన్నారు.

# గోదావరి జిల్లాలలో అత్యధిక సీట్లు గెలవాలి

- నరసాపురం ఎంపీగా ఉమాబాలను గెలిపించాలి
-వైసిపి నరసాపురం పార్లమెంట్ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభం
- ఎంపీ, ఉభయగోదావరి జిల్లాల వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ పివి మిథున్ రెడ్డి

భీమవరం మార్చి 6 ప్రభాతవార్త :జరగనున్న ఎన్నికల్లో ఉభయగోదావరి జిల్లాల్లో వైసీపీ పార్టీ అత్యధిక సీట్లలో గెలుపొందాలని రాజంపేట ఎంపీ, ఉభయగోదావరి జిల్లాల వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ పి.వి. మిథున్ రెడ్డి కోరారు. భీమవరంలో వైసిపి నరసాపురం పార్లమెంట్ ఎన్నికల కార్యాలయాన్ని మంగళవారం రాత్రి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మిథున్ రెడ్డి మాట్లాడుతూ మీ అందరికీ అందుబాటులో ఉండే గూడూరి ఉమాబాలను నరసాపురం ఎంపీ అభ్యర్థిగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఉమాబాల ఉన్నత చదువుతోపాటు ఉన్నత వ్యక్తిత్వం గల ఆమె అని, అందరికీ అందుబాటులో ఉంటారన్నారు. ఒక బీసీ ని ఎంపీగా గెలిపించుకునే అవకాశం ముఖ్యమంత్రి మీకు కల్పించారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాలు రాజకీయంగా ముందంజలో ఉండాలని సంకల్పంతో పని చేస్తున్నారన్నారు. అదేవిధంగా సీట్ల కేటాయింపు కూడా చేస్తున్నారన్నారు. జగన్కు ప్రజలు ఆశీస్సులు నిండుగా ఉన్నాయని, ఈ ఎన్నికల్లో భారీ



విజయం వైసిపి నమోదు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, ప్రభుత్వ చీఫ్ విప్ లు ముదునూరి ప్రసాద్ రాజు, గ్రంధి శ్రీనివాస్, ఎమ్మెల్సీలు కౌరు శ్రీనివాస్, వంక రవీంద్రనాథ్, ఉండి, పాలకొల్లు వైసిపి ఇన్చార్జిలు పివిఎల్ నరసింహారాజు, గుడాల గోపి, ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కార్మూరి వెంకట సునీల్ కుమార్, నాయకులు మేడిది ఝాన్సీ , మంతెన యోగేంద్ర కుమార్ (బాబు ), నందమూరి తాతాజీ పాల్గొన్నారు.

# తూర్పు తాళ్లలో నాయకర్ ప్రచారం



ప్రభాతవార్త నరసాపురం రూరల్ : నరసాపురం నియోజకవర్గం తూర్పుతాళ్ళు గ్రామం కరింశెట్టిపాలెం(పిండి వారి సెంటర్) నుండి తూర్పుతాళ్ళు సెంటర్ వరకు "జనంలోకి జనసేన" కార్యక్రమం నిర్వహించిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బొమ్మిడి నాయకర్. అడుగడుగునా హారతి పళ్ళాలతో గ్రామ ప్రజలందరూ సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో జక్కం బాబ్జి, వర్ధనపు ప్రసాద్, వలవల నాని, ఆకన చంద్రశేఖర్, వాతాడి కనకరాజు, నిప్పులేటి తారకరామారావు, దివి సత్యన్, గుబ్బల మాత్రాజు, బందెల రవీంద్ర, ఒడుగు ఏసు, అందే దొరబాబు,బందెల ఎలీషా, కడలి పద్మారావు, పులపర్తి సత్యనారాయణ, బళ్ళ హనుమంతు, పులపర్తి రాంబాబు, పులపర్తి వంశీ, వలవల మురళి, వీరవల్లి నాగేశ్వరరావు, పులపర్తి నాగరాజు, కోడి తాతారావు, మామిడిశెట్టి సత్యనారాయణ, ఈవన పెద్దిరాజు, సుంకర సత్యనారాయణ, కరింశెట్టి చందు, లక్కు అంజి మరియు నియోజకవర్గ జనసేన మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో కైలాస గౌరి, చిత్రగుప్తుని నోములు

తాడేపల్లిగూడెం,మార్చి 6, ప్రభాతవార్త: స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో తాడేపల్లిగూడెం వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ ల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం సామూహిక కైలాస గౌరీ నోములు, చిత్రగుప్తుని నోములు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కైలాస గౌరి నోము 13 మంది చేసుకోగా, చిత్రగుప్తునీ నోములు 40 మంది పాల్గొన్నారు. నాగపూర్, బెంగళూరు, వైజాగ్, జంగారెడ్డిగూడెం తదితర ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఈ నోముల్లో పాల్గొన్నారు. తాడేపల్లిగూడెం పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన అనేకమంది వాయినాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సెక్రటరీ సి.హెచ్.గుప్త, ట్రెజరర్ రంగారావు, వాసవి క్లబ్ డైరెక్టర్లు, సభ్యులు, డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ నున్న బాల త్రిపుర సుందరరావు, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు పొన్నగంటి స్వర్ణకాంతి, సెక్రటరీ కొనకళ్ళ రాణి సత్య కోటేశ్వరి, జోన్ చైర్పర్సన్ ఆలపాటి అచ్యుతలక్ష్మి, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ నున్న శ్రీ నాగలక్ష్మి, శ్రీ ఆర్య వైశ్య సంఘం ప్రెసిడెంట్, సెక్రటరీ ట్రెజరర్లు, వాసవి వనిత క్లబ్ డైరెక్టర్లు, సభ్యులు పాల్గొన్నారు.



# సెక్టర్ అధికారులు ఎన్నికలవిధుల్లో అప్రమత్తంగా వుండాలి:కలెక్టర్



భీమవరం మార్చి 6 ప్రభాతవార్త :సెక్టార్ అధికారులు ఎన్నికల విధులను అప్రమత్తతతో నిర్వహించాలని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ ఆదేశించారు.బుధవారం స్థానిక కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరం నందు నరసాపురం, పాలకొల్లు, ఆచంట నియోజకవర్గాల సెక్టార్ అధికారులకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధుల పట్ల అప్రమత్తతో పని చేయాలన్నారు. సెక్టార్ పరిధిలో ఏదైనా సమస్య ఉంటే వెంటనే రిటర్నింగ్ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సెక్టార్ అధికారికి పోలింగ్ కు వారం రోజులు ముందు మెజిస్ట్రేట్ పవర్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. మెజిస్ట్రేట్ పవర్స్ సెక్టార్ పరిధిలో స్వతంత్ర నిర్ణయాలకు దోహదపడతాయని వాటిలో పోలింగ్ రోజున గొడవలకు సంబంధించి ఎఫ్ఐఆర్ నమోదుకు ఆదేశాలు, ఎం సి సి ఉల్లంఘనకు చర్యలు, తదితర నిర్ణయాలను అమలు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా రెవిన్యూ అధికారి బి.శివనారాయణ రెడ్డి, నరసాపురం ఆర్డీవో, ఇర్వో యం.అచ్యుత అంబరీష్, పాలకొల్లు నియోజక వర్గం ఇర్వో కె.సి.హెచ్. అప్పారావు, ఆచంట నియోజక వర్గం ఇర్వో వి.స్వామి నాయుడు, ఎలక్షన్స్ డిప్యూటీ తహశీల్దారు యం.నన్యాసిరావు, ఆచంట, పాలకొల్లు,నరసాపురం నియోజక వర్గాల సెక్టార్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు బుధవారం స్థానిక కాటన్ పార్క్ పనులను పరిశీలించిన దృశ్యం. ప్రభాతవార్త నరసాపురం

# ఎన్టీఆర్ కళాక్షేత్రాన్ని పూర్తి చేస్తా.. ఎమ్మెల్యే నిమ్మల



ప్రభాతవార్త పాలకొల్లు: పాలకొల్లులో గత టిడిపి ప్రభుత్వ హయాంలో 70 శాతం పూర్తిచేసిన బొండాడ వెంకటరాజు గుప్త, ఎన్టీఆర్ కళాక్షేత్రం ను అన్ని సౌకర్యాలతో అద్భుతంగా ఈ ఏడాదిలోగా పూర్తి చేసి వచ్చే 2025 లో ప్రతిష్టాత్మమైన రాష్ట్ర ప్రభుత్వ నంది నాటకోత్సవాలను నిర్వహించేలా బాధ్యత తీసుకుంటానని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు తెలిపారు. ఇదే విషయాన్ని వైసిపి పత్రికలో రాసుకోండి అంటూ ఉదహరించారు. స్థానిక అద్దేపల్లి వారి సత్రం ప్రాంగణంలో మంగళవారం రాత్రి మూడు రోజులుగా పాలకొల్లు కళాపరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ స్థాయి నాటిక ఉత్సవాల ముగింపు వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. హైదరాబాదులో రవీంద్ర భారతి, విశాఖపట్నంలో కళాభారతి లకు మించి ఎన్టీఆర్ కళాక్షేత్రంను అన్ని అద్భుతమైన సౌకర్యాలతో నిర్మాణ పనులు చేపట్టామని మరో నాలుగు నెలల్లో పూర్తి కావాల్సిన సమయంలో దురదృష్టవశాత్తు ప్రభుత్వం మారిందన్నారు. ఈ వైసిపి ఐదేళ్లలో ఐదు రూపాయలు పని కూడా నోచుకోలేదని ఎమ్మెల్యే రామానాయుడు ఆరోపించారు. మహానటుడు, కళాకారుడైన ఎన్టీ రామారావు స్థాపించిన పార్టీలో ఎమ్మెల్యేగా కళాకారుల రుణం తీర్చుకుంటానన్నారు. రాబోయే టిడిపి జనసేన ప్రభుత్వంలో కళాకారులు అందరికీ పెన్షన్ వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. మరో ముఖ్య అతిథిగా సినీ నిర్మాత, జనసేన రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి బన్నీ వాసు మాట్లాడుతూ కలలకు కళాకారులకు పుట్టినిల్లు అయిన పాలకొల్లులో నాటక రంగానికి ఊపిరి పోస్తున్న పాలకొల్లు కళాపరిషత్





నిర్వాహకులను అభినందించారు. సభకు విటాకుల వెంకటరమణ అధ్యక్షత వహించారు. వేదికపై ఏఎంసీ మాజీ చైర్మన్ ఉన్నమట్ల కపర్ది, డాక్టర్ కె ఎస్ పి ఎన్ వర్మ, మేడికొండ శ్రీనివాసరావు చౌదరి, కె.వి కృష్ణ వర్మ, మానాపురం సత్యనారాయణ, కొల్లి కొండ ప్రసాద్, కొనిజేటి గుప్తా, జీవి, పెచ్చెట్టి బాబు, కామిశెట్టి అయ్యప్ప నాయుడు, నడపన శ్రీనివాసరావు, నిట్టల పణి భాస్కర్, వంగా నరసింహారావు, గుండా రామకృష్ణ, గుడాల హరిబాబు పాల్గొన్నారు. నాటక పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు.

# బంగారు గొలుసు దొంగ అరెస్ట్ .

అత్తిలి – మార్చి 6( ప్రభాత వార్త ): వేల్పూరు కు చెందిన అందె కోట గణ రోహిత్ ను మోసం చేసి 12 గ్రాముల బంగారు గొలుసు తీసుకుని పోయినట్టు తణుకు రూరల్ పోలీసు లకు పిర్యాదు చేశారు. ఎస్ ఐ కే.చంద్ర శేఖర్ కేసు నమోదు చేసి ఎన్టీఆర్ జిల్లా జ్యోతి నగర్ హనుమాన్ జంక్షన్ కు చెందిన కాళిదాసు విజయకృష్ణ అనే విజయ్ ను అరెస్ట్ చేశారు. పైడిపర్రు గ్రామం వై జంక్షన్ వద్ద నిందితుడిని అరెస్ట్ చేసి దొంగిలించిన 12 గ్రాముల బంగారం గొలుసు తో పాటు నల్లజర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగిలించిన 12 గ్రాముల బంగారం గొలుసుని ,4 గ్రాముల ఉంగరమును,విజయవాడ సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగిలించిన మోటార్ సైకిల్ ను, పెనుమంట్ర పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగిలించిన 12 గ్రాముల బంగారం ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని తణుకు కోర్టు లో రిమాండ్ నిమిత్తం హాజరు పరిచారు. ఈకేసులో తణుకు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జివి వి నాగేశ్వరరావు పర్యవేక్షణ లో రూరల్ పోలీసు స్టేషన్ సిబ్బంది హెచ్సి కే. వి. సుబ్బారావు, హెచ్సి బండారు శ్రీనివాస్, కానిస్టేబుల్ వి మాధవరావు, పి సి మలకా శ్రీను, అన్వర్ సహకరించారు.

# ఆశాజనకంగా ఎన్ఎల్ఎస్ వర్జీనియా పొగాకు అమ్మకాలు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పండిస్తున్న ఎన్ఎల్ఎస్ వర్జీనియా పొగాకుకు ఈ ఏడాది ఆశాజనకంగా ధర వస్తుందని టుబాకో బోర్డు ఈడీ అద్దంకి శ్రీధర్‌బాబు తెలిపారు. ఏలూరు జిల్లాలోని జంగారెడ్డిగూడెం–1, 2 పొగాకు వేలం కేంద్రాల్లో బుధవారం పొగాకు వేలాన్ని ఈడీ శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ ఎన్ఎల్ఎస్ ప్రాంతంలో ఐదు పొగాకు వేలం కేంద్రాలు ఉన్నాయన్నారు. జంగారెడ్డిగూడెం–1, 2, కొయ్యలగూడెం, గోపాలపురం, దేవరపల్లి, వేలం కేంద్రాల్లో పది రోజులు ముందుగా వేలం కేంద్రాలను ప్రారంభించామన్నారు. జంగారెడ్డిగూడెం1, 2, కేంద్రాల్లో మొదటి రోజున 27 చొప్పున పొగాకు బేళ్ళు వచ్చాయన్నారు. నేడు జరిగిన వేలంలో కిలోకు రూ.240లు రావడం శుభసూచకమని తెలిపారు. గత ఏడాది ఈ ఐదు వేలం కేంద్రాల్లో 57.90 మిలియన్ కిలోల పొగాకు అమ్మకాలు జరిగాయని గుర్తు చేశారు. తద్వారా కిలోకు సరాసరి రూ.245.81లుగా ధర పలికిందన్నారు. ఈ ఏడాది 66.65 మిలియన్ కిలోల వర్జీనియా పొగాకు పండించడం జరిగిందన్నారు. కిలోకు రూ.24లు వచ్చిందన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా ఎన్ఎల్ఎస్ వర్జీనియా పొగాకుకు మంచి ధర రావడం ఖాయమన్నారు. గత ఏడాది మంచి ధరలు రావడంతో రైతులు చాలా సంతోషంగా ఉన్నారన్నారు. ఈ ఏడాది కూడా మంచి ధర లభించడానికి టుబాకో బోర్డు చేయవలసిన సహాయ, సహకారాలు అందించామన్నారు. ఈ ఏడాది వచ్చిన తుపానుతో పంట నష్టపోయిన రైతాంగానికి వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి, ఆదుకున్నామన్నారు. సమావేశంలో రాజమహేంద్రవరం ఆర్ఎం ఆదిశేషయ్య, వేలం కేంద్రం నిర్వహణాధికారులు బి. శ్రీహరి, సురేంద్రలు పాల్గొన్నారు. వర్జీనియా పొగాకు రైతు సంఘాల అధ్యక్షుడు పరిమి రాంబాబు, ఘంటసాల గాంధీ, కరాటం రెడ్డి బాబు, సత్రం వెంకట్రావు, గద్దే లక్ష్మణరావు,



గద్ద మణుకు సత్యనారాయణ (దత్తుడు), పిన్నమనేని రాధాకృష్ణ, వామిశెట్టి హరిబాబు, వీవీఎస్.ప్రకాష్‌రావు, అట్లూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు. కాగా, కర్నాటక రాష్ట్రంలో మాదిరిగా ఇక్కడ కూడా మిచౌంగ్ తుపాను రైతాంగాన్ని ఆదుకోవడానికి పెనాల్టీ లేకుండా పొగాకు కొనుగోలు చేయించాలని కోరారు.

## ఘనంగా సంతాన గోపాలస్వామి కల్యాణం



అత్తిలి – మార్చి 6( ప్రభాత వార్త ): అత్తిలి నుండి తణుకు వెళ్లే రోడ్డులో గల సంతాన గోపాల స్వామి వారి కళ్యాణం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వాడపల్లి సత్యనారాయణాచార్యులు, వల్లి వెంకటేష్ అధ్వర్యంలో కల్యాణం జరిగిందని వంశ పారంపర్య ధర్మ కర్త లింగంపల్లి పాండురంగారావు తెలిపారు. మధ్యాహ్నం అన్నసమారాధన, సాయంత్రం లలితా, విష్ణు సహస్రనామ పారాయణం కార్యక్రమాలు నిర్వహించారు.

## మండపాక లో ఆరోగ్య సురక్ష



అత్తిలి – మార్చి 6( ప్రభాత వార్త):తణుకు మండలం మండపాక -2 గ్రామ సచివాలయం లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ సచివాలయం లో ఉన్న కుటుంబాలు వారికి వివిధ రకాల పరీక్షలు ,చికిత్సలు చేశారు.దీర్ఘ కాలిక వ్యాధులకు మెరుగైన చికిత్స కొరకు ఆరోగ్య శ్రీ హాస్పటల్ లకు సిఫారసు చేశారు. మండపాక జిల్లా పరిషత్ హైస్కూల్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గ్రామ సర్పంచ్ జానా వెంకటలక్ష్మీ , మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ అధ్యక్షులు బొడపాటి వీర్రాజు , ఎంపిటిసిలు, ప్రజా ప్రతి నిధులు పాల్గొన్నారు. పంచాయతీ రాజ్ విస్తరణ అధికారి ఎ.ఎస్.ఆర్.కోటేశ్వరరావు , డా.రవి శంకర్ , డా. డి.రమేష్ , డా. మహాలక్ష్మి , డా బంగారు రవి , డా.సాయి గిరి రెడ్డి , పంచాయతీ కార్యదర్శులు ఎం.యుగందర్ శ్రీనివాస్ , గ్రామ ప్రజలు పాల్గొన్నారు. శిబిరంలో 378 రోగులు హాజరు అయ్యారు. 16 మంది గర్భిణి స్త్రీలు , బాలింతల ను పరిక్షించారు. 28 మంది కి కంటి పరీక్షలు చేశారు.

## కష్టాలలో జూనియర్ లైన్ మెన్ లు



వేలేరుపాడు,ప్రభాత వార్త: ఏలూరు జిల్లా వేలేరుపాడు 33/11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్,మేడేపల్లి,కోయిదా ఫీడర్ లలో కాంట్రాక్టు బేసిక్ జూనియర్ లైన్ మెన్ లకు ప్రభుత్వం షాక్ ఇచ్చింది.గత సంవత్సరం నుండి జీత భత్యాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నామని జూనియర్ లైన్ మెన్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత సంవత్సరం(2023) మార్చ్ నుండి ఇప్పటి(2024) మార్చ్ వరకు ఒక్క రూపాయి కూడా పడని పరిస్థితి ఉందని వారు వాపోయారు.విధులు సరిగ్గా నిర్వహిస్తున్న మాకు ప్రభుత్వం ఇలా చేయడం తగదని భార్యా బిడ్డలతో కుటుంబాన్ని పోషించలేక అప్పులు చేసి కుటుంబాన్ని పోషించుకుంటున్నాం అని పై అధికారులకు తెలియజేసినా కూడా ఎటువంటి ప్రయోజనం లేదని ఇకనైనా మాకు రావలిసిన జీత భత్యాలు వెంటనే విడుదల చేయాలనీ లేదంటే ఉద్యమిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఎస్.నాగేశ్వరావు,మోషే,భద్రం,బాబురావు,సాగర్ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా వారోత్సవాలు.

అత్తిలి – మార్చి 6( ప్రభాత వార్త ): అత్తిలి యానాదులపుంత అంగన్వాడీ కేంద్రం వద్ద పర్యవేక్షకురాలు కుమారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా వారోత్సవాన్ని నిర్వహించారు. బేటీ బచావో బేటీ పడావో పై మహిళలకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలను నిరోధించాలని , బాలికలను బ్రతకానిద్దామని వారిని చదవ నిద్దామని నినాదాలు ఇచ్చారు. అంగన్వాడీ కార్యకర్తలు తులసి , లీలా జ్యోతి, ముత్యవేణి, ఎన్ వెంకట లక్ష్మి, కనకదుర్గ , జానకీ తదితరులు పాల్గొన్నారు.

## పట్టిసీమ, తాడువాయిలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మహాశివరాత్రి సందర్భంగా జంగారెడ్డిగూడెం ఆర్టీసీ డిపో నుంచి ఈ నెల 7వ తేది మధ్యాహ్నం నుంచి 9వ తేది మధ్యాహ్నం వరకు పట్టిసీమకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ పీపీవీ.గంగాధరరావు ఒక ప్రకటనలో తెలిపారు. జంగారెడ్డిగూడెం మండలం తాడువాయికి కూడా ప్రత్యేక బస్సులు నడుపుతున్నామన్నారు. భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## నేడు జంగారెడ్డిగూడెంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మున్సిపాల్టీ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదిన ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సీఎంజగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్రమాన్ని డాంగేనగర్ పరిధి సీఎస్‌టీఎస్ డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్నట్లు పురపాలక సంఘ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష ఏలూరు ఎం.పీ కోటగిరి శ్రీధర్, చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా, మున్సిపల్ చైర్‌ఫర్సన్ బత్తిన నాగలక్ష్మి ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు.

## ఓటుపై అవగాహన సదస్సు




జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం సీఎస్ టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఓటుపై అవగాహన సదస్సు ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.ప్రసాదబాబు అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ ఓటు ప్రాముఖ్యతను వివరించారు. తహసీల్దార్ స్లీవ జోజి మాట్లాడుతూ విద్యార్థులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడంతో పాటు తమ కుటుంబ సభ్యులందరూ ఓటుకు ఉన్న ప్రాముఖ్యతను వివరించాలన్నారు. అధ్యాపకులు వి.హనుమంతరావు, సీహెచ్.రమాదేవి, కేవీవీ.శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్కో , రెవెన్యూ శాఖల పనితీరుపై మండల సమావేశంలో నిరసన




అత్తిలి – మార్చి 6( ప్రభాత వార్త ):అత్తిలి మండలంలో రెవిన్యూ , ట్రాన్స్కో శాఖల పనితీరుపై ఎంపిటిసిలు , సర్పంచులు అసంతృప్తిని వ్యక్తం చేసారు . అత్తిలి ఎంపిపి మక్కా సూర్యారావు అధ్యక్షతన జరిగిన మండల సమావేశంలో రెవెన్యూ సమస్యలపై అధికారులు సక్రమంగా స్పందించడంలేదని ఉరదళ్ళపాలెం సర్పంచ్ సింగంశెట్టి శ్రీనివాస్ , గుమ్మంపాడు సర్పంచ్ వేగేశ్న సత్యనారాయణరాజు తెలిపారు. ఎన్నికలు వస్తున్నా అవసరమైన పత్రాలు అధికారులు జారీచేయాలని , ఎన్నికల సాకుతో జాప్యం చేయవద్దని వేగేశ్న కోరారు. తమ గ్రామానికి చెందిన విచారణ నివేదిక అందచేయాలని ఉరదళ్ల పాలెం సర్పంచ్ శ్రీనివాస్ కోరారు. ఇండ్ల పట్టాల రిజిస్ట్రేషన్ లో లబ్ధిదారుడు అందుబాటులో లేకపోతె అర్హునిపేర రిజిస్ట్రేషన్ చేయాలని లక్ష్మీనారాయణ పురం ఎంపిటిసి ఆడారి శ్రీనివాసరావు కోరారు. గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు మార్చటంలో ట్రాన్స్కో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని లక్ష్మీనారాయణ పురం ఈడూరు , వరిగేడు ఎంపిటిసిలు శ్రీనివాసరావు , సుంకర నాగేశ్వరరావు,అనిశెట్టి త్రిమూర్తులు తెలిపారు. అవసరమైన చోట్ల ట్రస్ఫార్మర్లు ఏర్పాటుచేయాలని కోరారు. వరిగేడు లో విద్యుత్ వైర్లు సరిచేయాలని జెడ్పిటిసి అడ్డాల జానకి కోరారు. వివిధ గ్రామాల్లో స్తంభాలు వెంటనే ఏర్పాటుచేయాలని ఏఎంసీ చైర్మన్ భరణి ప్రసాద్ కోరారు. మంచిలి నుండి కంచుమర్రు రోడ్డు పనులు చేపట్టాలని ఆ గ్రామ సర్పంచ్ కోరారు. ఈ క్రాప్ నమోదు చేయించుకున్న రైతులకే పంటల భీమా ప్రీమియం చెల్లించటం జరుగుతుందని వ్యవసాయాధికారి రాజేష్ చెప్పారు. పంట నష్టపోయిన 2375 మందికి ఇన్పుట్ సబ్సిడీ మంజూరైనట్లు చెప్పారు. కౌలు రైతులకే రైతు భరోసా 2 వేలు జమ ఐనట్లు చెప్పారు. అత్తిలి , మంచిలి ప్రాధమిక ఆరోగ్యకేంద్రాలలో వివిధ పరీక్షలు చేస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారులు నాగరాజు , చాముండేశ్వరి కోరారు. అత్తిలి కేంద్రానికి ల్యాబ్ టెక్నిషియన్ ను నియమించాలన్నారు. లక్ష్మీనారాయణ పురం గ్రామానికి సక్రమంగా రక్షిత నీరు అందేలా చూడాలని సర్పంచ్ పొలమరశెట్టి నాగేశ్వరరావు కోరారు. 10 వ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి రమేష్ తెలిపారు. పాలూరు సర్పంచ్ తనుకొండ దయా మణి , జెడ్పి కోఆప్టెడ్ సభ్యుడు హబిబుద్దీన్ , ఎంపిడిఓ వివిఎస్ రామారావు , ఉపాధ్యక్షురాలు శిరీష తదితరులు మాట్లాడారు.

## చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం
### మాజీ మంత్రి పితాని

పెనుమంట్ర, మార్చి–06, ప్రభాతవార్త: వైసీపీ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి, టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి పితాని సత్యనారాయణ అన్నారు. బుధవారం పెనుగొండ మండలం వడలి గ్రామంలో ప్రజల వద్దకు పితాని ఎన్నికల ప్రచార పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పితాని సత్యనారాయణ మాట్లాడుతూ ఆచంట నియోజకవర్గం టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలుస్తున్నానని సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యంత మెజార్టీతో గెలిపించాలని కోరారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ బీసీలు అంటే బ్లాక్ వర్డ్ క్లాసెస్ కాదని బ్యాక్ బోన్ క్లాసెస్ అని నిరూపించేందుకు బీసీ డిక్లరేషన్ ద్వారా బహుజనులకు భద్రతా చట్టాలను ఆర్థిక స్థితిగతులను మార్చేందుకు ప్రణాళికలు రూపొందించారన్నారు. జగన్ సర్కార్ కార్పొరేషన్లుగా విడగొట్టి నిధులు విధులు లేకుండా మోసం చేసారని అన్నారు. రాబోయేది పవన్ కళ్యాణ్ చంద్రబాబు ఉమ్మడి ప్రభుత్వమని, అభివృద్ధి సంక్షేమం ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపే సత్తా వారికి ఉందని అన్నారు. టిడిపి మండల అధ్యక్షుడు వెలిచేటి బాబు రాజేంద్రప్రసాద్ సెక్రెటరీ గుత్తుల లోకేష్ కుమార్ జనసేన మండల అధ్యక్షులు కొండవీటి శ్రీనివాసరావు జనసేన జిల్లా ఉపాధ్యక్షులు వెంగళదాసు దానయ్య జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు తోట సురేంద్ర ఆచంట జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

**వైసీపీ నుండి టీడీపీలోకి చేరికలు:–**
పెనుగొండ మండలం వడలి గ్రామంలో వైసీపీ నుండి పితాని సత్యనారాయణ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ వైఎస్సార్సీపీ వడలి గ్రామ అధ్యక్షుడు మేకా సింహాద్రి అప్పన్న, ప్రస్తుతం వైఎస్సార్సీపీ మండల కార్యనిర్వహణ కార్యదర్శి మేకా సత్యనారాయణ, మేకా ఆదియ్య, వీధి శ్రీను, గుర్రం రమేష్, గుండాబత్తుల బాలకృష్ణ, కంకిపాటి గనిరాజు, తోలేటి రాజు, కుక్కల రాంబాబు, ఇళ్ళ శివ, సాంబమూర్తి (న్యాయవాది) తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో విజయం సాధించాలి

భీమవరం టౌన్ మార్చి 5 ప్రభాతవార్త : మహిళలు అన్ని రంగాలలో మరింత విజయం సాధించి ముందుకు సాగాలని, రానున్న రోజుల్లో మహిళలే అన్ని రంగాలలో ముందుంటారని భీమవరం ఆర్డీవో సిహెచ్ శ్రీనివాసులు రాజు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో మహిళ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఆర్డీవో శ్రీనివాసులు రాజు మాట్లాడుతూ ఇటీవల కాలంలో మహిళలు ఒక రంగంలో కాకుండా అన్ని రంగాల్లోని ప్రాధాన్యతను చాటి చెబుతున్నారని, పురుషులతో సమానంగా కొన్ని రంగాలలో వారిని మించి కూడా ఉన్నత స్థానాల్లో ఉన్నారని అన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా వివిధ రంగాలలో నిష్ణాతులైన మహిళలకు సత్కారాలు చేయడం శుభ పరిణామమని అన్నారు. అనంతరం విశిష్ట సేవాతత్పరులను సత్కరించి వివిధ పోటీల్లో విజేతలైన 63 మందికి



ప్రశంసా పత్రాలను అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, చెరుకువాడ రంగసాయి, భీమవరం మెప్మా ముఖ్య కార్యదర్శి అనంత లక్ష్మి, పిఎస్ఎం హెచ్ ఎం సుధరాణి, లక్ష్మి కాంతం, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పేదవానికి సైకిల్‌ను బహూకరించిన సీహెచ్ఆర్

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు చిన్ని రామసత్యనారాయణ (సీహెచ్ఆర్) చిన్ని ఫౌండేషన్ తరపున స్థానిక నాల్గవ వార్డు ఇందినాగర్ కాలనీకి చెందిన షేక్ బాజీకి బుధవారం సైకిల్‌ను అందజేశారు. ఇందిరానగర్ శ్రీఅభయాంజనేయ స్వామివారి సన్నిధిలో వారధి ట్రస్ట్ వ్యవస్థాపకులు వలవల తాతాజీ నిర్వహణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈస ందర్భంగా సీహెచ్ఆర్ మాట్లాడుతూ పేదవాడైన బాజీ నిత్యం తన వృత్తికి నడిచి వెళు_న్నాడని, తాతాజీ తన దృష్టికి తీసుకురాగా, అతనికి సైకిల్‌ను అందజేశామన్నారు. వలవల తాతాజీ మాట్లాడుతూ దాత చిన్ని రామ సత్యనారాయణ దాతృత్వాన్ని కొనియాడారు. పి.రామలక్ష్మి, చింతల



నాని, కేఎల్ఎన్.ధనకుమార్, బసవ రాజు వేణు, కలపాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశా!
### ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

జీలుగుమిల్లి, మార్చి–05, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పోలవరం నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని పోలవరం శాసనసభ్యులు తెల్లం బాలరాజు అన్నారు. బుధవారం మండలంలోని పి అంకంపాలెం కామయ్యపాలెం, కొరుటూరు, రేపాక కొమ్ము, గ్రామాలలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్ లు, వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త తెల్లం రాజలక్ష్మి, పార్లమెంటు నియోజకవర్గం సమన్వయకర్త కారుమూరు సునీల్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే బాలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నేత రాజశేఖర్ రెడ్డి ఈ ప్రాంతంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని మళ్లీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో మరింత అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో పోలవరం నియోజకవర్గంలో చేసిన ఒక్క అభివృద్ధి పనిని చూపించాలని సవాల్ విసిరారు. ఈ రాష్ట్రంలో ప్రతి రైతును ఆదుకునేందుకు జలకల ద్వారా ఉచిత బోర్లు కరెంటు సర్వీస్ మోటర్లు అందజేస్తున్నట్లు గుర్తు చేశారు. బటన్ నొక్కి లబ్ధిదారులకు రూ.1500/– కోట్లు జమ చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. ప్రస్తుతం జరగబోయే ఎన్నికలకు ఓటు అడిగే నైతిక హక్కు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉంటుందని గుర్తు చేశారు. పార్లమెంట్ నియోజకవర్గ



సమన్వయకర్త కారుమూరు సునీల్ యాదవ్ మాట్లాడుతూ తన పార్లమెంటు పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాలను పార్లమెంటు స్థానాన్ని గెలిపించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి బహుమతిగా ఇవ్వనున్నామని ఆశ భావం వ్యక్తం చేశారు. అలాగే ఈనెల 16వ తేదీన ప్రారంభమయ్యే శ్రీ జగదాంబ అమ్మవారి ఉత్సవాల పోస్టర్లు విడుదల చేశారు. అనంతరం ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సందా ప్రసాద్, జడ్పిటిసి మల్లం వసంతరావు, ఉప్పల రాంపండు, సీనియర్ నాయకులు అల్లూరి రత్నాజీ, ఆరేటి సత్యనారాయణ, కక్కిరాల రాము, సున్నం సురేష్, కోర్స వెంకటేశ్వరరావు పలు మండలాల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా
### పిసిసి సభ్యులు మహబూబ్ జాని



పాలకొల్లు , మార్చి–06, ప్రభాతవార్త: పాలకొల్లు సిపిఎం కార్యాలయంలో పలువురు నాయకులను కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యులు షేక్ మహబూబ్ జాని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అటు కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ విజయానికి రెండు పార్టీలు పలు అంశాలపై చర్చించడం జరిగిందని మహబూబ్ జానీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దిగ్గుపాటి రాజగోపాల్, సిపిఎం కార్యదర్శి జవ్వాది శ్రీనివాసరావు, చల్లా సోమేశ్వరరావు, ఎర్రం అజయ్, సత్యం శెట్టి పురుషోత్తం నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. .

## వైసీపీ పాలనలో బిసిలకు రక్షణ లేదు : ఆరిమిల్లి



అత్తిలి – మార్చి 6( ప్రభాత వార్త ):బీసీలకు ప్రస్తుత వైసీపీ పాలనలో రక్షణ లేకుండా పోయిందని తణుకు మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. సకల జనుల చైతన్యం కోసం మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ నిర్వహిస్తున్న రేపటి కోసం పాదయాత్ర తణుకు మండలం యర్రాయి చెరువు గ్రామంలో ప్రారంభించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. మహాలక్ష్మి చెరువు గ్రామంలో బడుగు బలహీన వర్గాల కాలనీల్లో ఆరిమిల్లి రాధాకృష్ణ పర్యటించారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయంలో నిర్మించిన సీసీ రోడ్లు తప్ప, తర్వాత ఏ రోడ్లు పడలేదని స్థానికులు తెలియ చెప్పారు. కొమరవరం గ్రామంలో జనసైనికులు ప్రత్యేకంగా ఫ్లెక్స్ లు ఏర్పాటు చేసి ఆరిమిల్లి రాధాకృష్ణ కు స్వాగతం పలికారు. పవన్ కళ్యాణ్ మాటే మా బాట అని, అరాచక పాలనను అంతం చేస్తామంటూ ఫ్లెక్స్ లలో వివరించారు. ఈ సందర్భంగా ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ రాగల కాలంలో తణుకు గడ్డ మీద టీడీపీ ,జనసేన ఉమ్మడి జెండాను ఎగరవేస్తామని వెల్లడించారు. టీడీపీ జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీసీ సబ్ ప్లాన్ ను కచ్చితంగా అమలు చేస్తామని, బీసీల నిధులను పూర్తిగా వారికోసమే వెచ్చిస్తామని స్పష్టం చేశారు. వీరభద్రపురం గ్రామంలోని యువత మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. పల్లె నిద్రలో భాగంగా వీరభద్రపురంలోనే ఆరిమిల్లి రాధాకృష్ణ బస చేశారు. ఈ కార్యక్రమంలో తణుకు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పితాని మోహన్, జుత్తిగ మహేష్ ,చింతపల్లి సత్యనారాయణ, పితాని గంగాధర్ ,దొంగ సాయిబాబా, ముత్యాల సత్యనారాయణ, మాది రెడ్డి శ్రీరామచంద్రమూర్తి,పాల నాగేశ్వరరావు,ముత్యాల వాసు,తోట బుల్లిరాజు, జంగా విజయవర్మ, మల్లిపూడి ప్రసాదు, రాజులపాటి శ్రీనివాస్, మల్లిపూడి మధు తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రికి ముస్తాబైన రామలింగేశ్వరుడు



ప్రభాతవార్త చాట్రాయి : మండల కేంద్రమైన చాట్రాయిలో వేంచేసియున్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం శివరాత్రి సందర్భంగా ముస్తాబయింది . ఈనెల 8న శుక్రవారం శివరాత్రి కావడంతో ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలియజేశారు. పురాతన చరిత్ర కలిగిన శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడం అనాదిగా వస్తున్న ఆనువాయితీ. చాట్రాయి మండలం నుండే కాకుండా పక్క రాష్ట్రమైన తెలంగాణ నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో వస్తూ ఉంటారు. శుక్రవారం ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు అదే రోజు రాత్రి స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలియజేసింది. పురాతన చరిత్ర కలిగిన శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయానికి ప్రతి ఏటా వేలాది మంది భక్తులు తరలి వస్తూ ఉంటారు. ఈ ఏడాది స్థానాల చెరువులో కూడా నీరు పుష్కలంగా ఉండటంతో భక్తులకు ఎటువంటి ఇబ్బంది ఉండదని పిండ ప్రదానాలకు దర్పణాలు వదిలేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని కమిటి తెలియజేసింది. దీనికి తోడు జల్లు స్థానం కూడా ఏర్పాటు చేశామని శివరాత్రి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఉదయం 10 గంటల నుండి అన్నదాన కార్యక్రమం ప్రారంభమవుతుందని కమిటీ వివరించండి. ఇక ఆలయ చరిత్ర విషయానికి వస్తే కాకతీయ రెడ్డి రాజుల కాలం నాటి ఈ శివాలయానికి ప్రాముఖ్యత సంతరించుకుంది. ఈ ఆలయానికి ఉత్తర భాగంలో కన్యకల బావి ఉండగా ఈ బావిలో మాత్రం నీరు పుష్కలంగా ఉండటం విశేషం. ఈ బావిలో దేవతా కన్యలు స్థానాలు ఆచరించే వారిని చరిత్ర చెబుతోంది. అందువల్ల ఏం భూగర్భ జలాలు అడిగినప్పటికీ ఆ బావిలో మాత్రం నీరు పుష్కలంగా ఉండడం విశేషం. ఈ బావిలో వర్షాకాలం 40 రోజులు స్నానమాచరించి పరమశివుడిని భక్తిశ్రద్ధలతో వేడుకుంటే కోరిన కోరికలు సిద్ధిస్తాయని భక్తుల విశ్వాసం. అందువల్లే ఈ ఆలయానికి మంచి ప్రసిద్ధి ఉండటంతో భక్తులు విరివిగా పాల్గొని స్వామివారిని దర్శించుకుంటారు.

## డ్రైనేజీలు శుభ్రంగా ఉంచండి



ప్రభాతవార్త నరసాపురం : బుధవారం ఉదయం మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి బర్రి శ్రీ వెంకట రమణ జయరాజు మరియు మునిసిపల్ కమిషనర్ డాక్టరు కె.వెంకటేశ్వరరావు పట్టణలో 21 వార్డు. ఎన్టీఆర్ కాలనీ నందు పర్యటించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ డ్రైన్ ఎప్పుడూ క్లీన్ ఉంచాలని , ప్రతిరోజు వార్డుల్లో ఫాగ్గింగ్ చేయించుట జరగాలని, డ్రైన్ లో సిల్ట్ తీసిన తరువాత ఎమ్.ల్ ఆయిల్ చల్లించాలని,బ్లీచింగ్,సున్నం కలిపి తడిచెత్త తీసిన చోట చల్లించాలని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు, పట్టణ పారిశుధ్య పరిస్థితులును మరింత మెరుగు పర్చుటకు పారిశుధ్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు.ఈకార్యక్రమంలో 21 వార్డు కౌన్సిలర్.తాడి సునీత .వంగా శ్రీకాంత్ కన్నా.కేసరి గంగరాజు . భరత్ .కావాలి నాని ద్వారా ప్రకాష్.మల్లడి బుజ్జి . సీర్ర కాంతామ్మ మునిసిపల్ కమిషనర్ డాక్టరు కె.వెంకటేశ్వరరావు మునిసిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ . ఎ.ఇ. లు ,శానిటరీ సిబ్బంది,శానిటరీ మెస్త్రీలు,సచివాలయ సెక్రెటరీలు మరియు.పార్టి నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## మార్చి 26 నుంచి ఏప్రిల్ 1 వరకు సింహాచలం దేవస్థానంలో
### శ్రీ సుదర్శన నరసింహ మహా యజ్ఞ మహోత్సవం

తాడేపల్లిగూడెం,మార్చి 6, ప్రభాతవార్త : విశాఖపట్నం సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానంలో మార్చి 26వ తేదీ నుండి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు శ్రీ సుదర్శన నారసింహ మహా యజ్ఞ మహోత్సవం జరగనుంది. దీనికి సంబంధించిన గోడ పత్రాలను, ఆహ్వాన పత్రాలను పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారం రోజులపాటు జరగనున్న ఈ మహా యజ్ఞం విశేషాలను దేవాదాయ శాఖ కమిషనర్ ఆర్. సత్యనారాయణ, సింహాచలం దేవస్థానం ఈవో ఎస్. శ్రీనివాస మూర్తి లు మంత్రి కొట్టుకు వివరించారు. దేవస్థానం నుంచి



వచ్చిన వేదపండితులు, అర్చక స్వాములు మంత్రి కొట్టు సత్యనారాయణ, సౌధని కుమారి దంపతులకు వేదాశీర్వచనం అందజేశారు.

## జగన్ ఓటమి బీసీల చేతుల్లోనే- పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల
### - టిడిపి,జనసేనకు బీసీలు బ్రహ్మరథం.



ప్రభాతవార్త పాలకొల్లు: రాష్ట్రంలో బీసీల ద్రోహి జగన్ ఓటమి బీసీల చేతుల్లోనే ఉందని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. జనసేన రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి బన్నీ వాసు, టిడిపి జనసేన శ్రేణులతో కలిసి ఆయన మన పాలకొల్లు మన రామానాయుడు ఇంటింటి పాదయాత్రను పోడూరు మండలం పెనుమాదం గ్రామంలో నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టిడిపి జనసేన కూటమి ప్రభుత్వంలో అమలు జరిగే పథకాలను వివరిస్తూ జరగబోయే ఎన్నికల్లో తనను గెలిపించాలని ఎమ్మెల్యే రామానాయుడు అభ్యర్ధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు,



జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మీద నమ్మకంతో అన్ని వర్గాల ప్రజలు ముఖ్యంగా బీసీలు టిడిపి,జనసేనకు వెన్నంటే ఉండి బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. ప్రధానంగా మంగళగిరిలో జరిగిన బీసీ జయహో సభలో 50 ఏళ్ళ వయసుకే రూ నాలుగు వేలు పెన్షన్ పథకం పట్ల బీసీ వర్గాల్లో ఆనందం వ్యక్తం అవుతుందన్నారు. బీసీలను జగన్ దగా మోసం చేశాడు అంటూ టిడిపి ప్రభుత్వంలో స్థానిక సంస్థల్లో 34శాతం అమలు జరిగిన రిజర్వేషన్ ను 24 శాతానికి తగ్గించాడని ఆరోపించారు. ప్రతి ఏటా బీసీ కార్పొరేషన్ కు రూ 15 కోట్లు చొప్పున ఐదేళ్ల కు 75 కోట్లు ఇస్తానని చెప్పి రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. టిడిపి ప్రభుత్వంలో అమలు జరిగిన ఆదరణ పథకమును రద్దుచేసి చేతి,కుల వృత్తిదారులను మోసగించాడు అన్నారు

## టాక్సీ యూనియన్ నాయకులతో పరిచయ కార్యక్రమం



చింతలపూడి ప్రభాతవార్త మార్చ్ 6: చింతలపూడి టాక్సీ యూనియన్ వారితో పరిచయ కార్యక్రమంలో పాల్గొన్న చింతలపూడి నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జ్ శ్రీ కంభం విజయరాజు, మరియు టౌన్ వైసీపీ నాయకులు.

## నూతన భవనాలు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే ఎలిజా



లింగపాలెం ప్రభాతవార్త మార్చి 6: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేసిన కథ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని చింతలపూడి ఎమ్మెల్యే ఉండమట్లా ఎలిజా అన్నారు బుధవారం లింగపాలెం మండలం ఆశన్నగూడెం గ్రామ సర్పంచ్ పానుగంటి పద్మజ, చింతలపూడి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కుప్పాల. రామకృష్ణ ఆధ్వర్యంలో నూతన భవనాలు ప్రారంభోత్సవాలు. లింగపాలెం మండలం ఆశన్నగూడెం గ్రామంలో నూతన గ్రామ సచివాలయం, రైతు భరోసా మరియు విలేజ్ హెల్త్ సెంటర్ ను ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే ఉన్నమట్ల. ఎలిజా ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి ప్రజల సమస్యలను స్థానికంగానే పరిష్కరించేలా చేశారని అన్నారు బడుగు బలహీనవర్గాల అభివృద్ధి లక్ష్యంగా ఆయన అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో లేబర్ బోర్డు వైస్ చైర్మన్ దయ్యాల నవీన్ బాబు ఎంపీపీ ముసునూరు వెంకటలక్ష్మి ఎంపీపీ 2. కిర్లంపూడి ఝాన్సీ సర్పంచులు తాడేపల్లి శాంతారావు కట్టు బోయిన రమేష్ తదితరులు అభిమానులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పంచారం క్షేత్రం భీమవరం లో శివరాత్రి భద్రత పై ఎస్. పి. అజిత సమీక్ష



భీమవరం మార్చి 6 ప్రభాతవార్త మహాశివరాత్రి ముందస్తు భద్రతా ఏర్పాట్ల దృష్ట్యా పంచారామక్షేత్రం భీమవరం గునుపూడి శివాలయాల పరిసరాలను పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత మంగళవారం పరిశీలించారు. 8 తేదీ శివరాత్రి పర్వదినం సందర్భంగా భీమవరం గునిపూడి శివాలయంలో జరగబోవు ఉత్సవాల సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో, తగిన ముందస్తు బందోబస్తు ఏర్పాట్లు పై సంభంధిత అధికారులతో సమీక్షించారు. ఆలయం పరిసరాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అజిత మాట్లాడుతూ భక్తులు ఎంతో భక్తి భావంతో వస్తారు, అంతే సంతోషంగా స్వామి వారి దర్శన భాగ్యం కల్పించి, బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడమే ప్రథమ లక్ష్యం విధి నిర్వహణ చేయాలని పోలీసు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పోలీసులు ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకొని భక్తులకు సేవ చేయాలని తెలియజేశారు. బ్రహ్మోత్సవాల సమయంలో శివయ్య దర్శనానికి అశేష భక్త జనులు వచ్చే అవకాశం ఉన్నందున, మొదటి ప్రాధాన్యతగా సాధారణ భక్తులకు దర్శనం కల్పించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు ప్రముఖులకు కూడా అనుకూల సమయంలో దర్శనం కల్పించే ఏర్పాట్లపై చర్చించారు. బ్రహ్మోత్సవాల సమయంలో స్థానికుల యొక్క సహకారం ఎంతైనా అవసరం ఉంది. బ్రహ్మోత్సవాలలో అన్నదానం చేసేవారు, భక్తుల కొరకు ఇతరత్రా సేవలందించేవారు నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే ఏర్పాట్లు చేసుకుని, భక్తులకు సేవ చేస్తూ, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పర్యటించి, భక్తుల భద్రతపై ఏర్పాటు చేసి ఉన్న ఎంట్రీ/ఎగ్జిట్ గేట్లు, క్యూ లైన్లు, అత్యవసర మార్గాలను పరిశీలించి ఇంకా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు చేస్తూ బ్రహ్మోత్సవాలలో ముఖ్యంగా తోపులాటకు తావు లేకుండా, ఎలాంటి ఘటనలు జరగకుండా, గట్టి భద్రతా చర్యలను తీసుకోవాలని జిల్లా ఎస్పి డాక్టర్. అజిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## వ్యవసాయ, ఉద్యానవన రైతులకు రూ.26.72 కోట్ల ఇన్పుట్ సబ్సిడీ మంజూరు.
### - జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి



భీమవరం మార్చి 6 ప్రభాతవార్త :తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అన్నదాతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఏ సీజన్లో జరిగిన పంట నష్టానికి ఆ సీజన్ ముగిసేలోగానే పరిహారం అందించడంలో భాగంగా రైతన్నలకు ఇన్పుట్ సబ్సిడీని బటన్ నొక్కి నేరుగా జమ చేసే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. భీమవరం కలెక్టర్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మెన్ కైగాల శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వర రావు, జిల్లా ఉ ద్యానవన అధికారి సిహెచ్ .శ్రీనివాసులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మిచాంగ్ తుఫాను వల్ల పంట నష్టపోయిన 31,678 మంది వ్యవసాయ రైతులకు 26.22 కోట్లు, ఉద్యానవన పంటలు నష్టపోయిన 876 మంది రైతులకు 50,60 లక్షలు ఇన్పుట్ సబ్సిడీ మంజూరు కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కైగాల శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వర రావు, జిల్లా హార్టికల్చర్ అధికారి సి. హెచ్. శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు కొట్టి. కుటుంబరావు, తాడేపల్లిగూడెం ఏయంసి చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, లీడ్ బ్యాంకు మేనేజరు ఏ. నాగేంద్ర ప్రసాదు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, కౌలు రైతులు, జిల్లా వ్యవసాయ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పట్టెన్నపాలెం బ్రిడ్జిని పరిశీలించిన టీడీపీ -జనసేన నాయకుడు రోషన్



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ప్రభుత్వాలైనా, వ్యక్తులైనా, ఏదైనా బలమైన కారణం ఉంటే తప్ప మంచి పనులు ఆపరు... వైసీపీ ప్రభుత్వానికి పెద్ద బలమైన కారణాలేవి అవసరం లేదని, గత టీడీపీ ప్రభుత్వంలో మొదలు పెట్టిందనే ఒకే ఒక్క కారణంతో జంగారెడ్డిగూడెం మండలంలోని ఏజెన్సీ ప్రాంతం ప్రజలకు రాకపోకలు సాగించే పట్టెన్నపాలెం బ్రిడ్జి నిర్మాణాన్ని ఆపివేశారని చింతలపూడి నియోజకవర్గ జనసేన – టీడీపీ ఉమ్మడి అభ్యర్థి సొంగా రోషన్‌కుమార్ తీవ్రంగా విమర్శించారు. పట్టెన్నపాలెం బ్రిడ్జిని ఆయన బుధవారం టీడీపీ – జనసేన శ్రేణులతో కలిసి సందర్శించారు. ఏలూరు జిల్లాలోని పట్టెన్నపాలెం బ్రిడ్జిని గత ప్రభుత్వం దాదాపు 60 శాతం పూర్తి చేసిన వంతెనను ఐదేళ్ళుగా ఈ ప్రభుత్వం పూర్తి చేయకపోవడం సిగ్గు చేటన్నారు. టీడీపీ–జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే వెంటనే పూర్తి చేస్తామని భరోసానిచ్చారు. టీడీపీ సీనియర్ నాయకుడు మండవ లక్ష్మణరావు, సాయిల సత్యనారాయణ, డాక్టర్ దాసరి శ్యామ్ చంద్రశేషు, బొబ్బర రాజ్‌పాల్‌కుమార్, చెరుకూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని శ్రీనివాసపురం, అక్కంపేట, పట్టెన్నపాలెం తదితర గ్రామాల్లో రోషన్‌కుమార్ విస్తృతంగా పర్యటించి, ఇంటింటికి తిరిగి ఓటర్లను కలుసుకున్నారు.

## గ్రామనికి ప్రథమ పౌరుడు అయిన తనను ఫోటో కాల్ పాటించకుండా
### అవమానపరిచారు అంటూ సర్పంచ్ ఆవేదన



లింగపాలెం ప్రభాతవార్త మార్చ్ 6.: మండలం ప్రోటోకాల్ పాటించకుండా, తనను అవమానించారని, కనీస సమాచారం ఇవ్వకుండా, సచివాలయం ఓపెనింగ్ రోడ్డు శంకుస్థాపన చేస్తున్నారని ఎడవల్లి సర్పంచ్ కట్టుబోయిన రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. లింగపాలెం మండలం లోని ఆసన్నగూడెం గ్రామంలో ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలిజ పర్యటనల్లో సర్పంచ్ ఆవేద వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సర్పంచ్కి సమాచారం ఇవ్వకుండా రోడ్లు ఎలా ప్రారంభిస్తారు అని ప్రశ్నించారు. ఎంపీ కోటగిరి శ్రీధర్ దగ్గరుండి శంకుస్థాపన చేయించడం బాధాకరం, రాష్ట్రానికి ప్రథమ పౌరుడు రాష్ట్రపతి అయితే, పంచాయతీకి సర్పంచ్ ప్రథమ పౌరుడని, గుర్తించకపోవడం బాధాకరం అని అన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్కు , లీగల్ గా ముందుకెళ్తామని తెలిపారు. పెత్తందారులు సర్పంచ్లను తొక్కేస్తున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, పేదలకు సంక్షేమంతో పెద్దపీట వేస్తున్నారని, అలాంటిది, గ్రామీణ స్థాయిలో ఇది జరగడం లేదుని ఆవేదన చెందారు. మా సర్పంచ్లకు చాలా బాధాకరంగా ఉందిని ,కనీసం ప్రోటోకాల్ పాటించకుండా, బాధపెడుతున్నారు అని సర్పంచ్ రమేష్ వాపోయారు. ఈ విషయంపై పి ఆర్ ఏ ఈ జగన్నాథరావుని వివరణ కోరగా డిపార్ట్మెంట్ పరంగా తమకు తెలియదని, స్థానికులు వారే శంకుస్థాపనలో ప్రారంభోత్సవాలు చేశారని అన్నారు.

## పట్టిసీమ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసాం
### ఉత్సవ కమిటీ చైర్మన్.. అద్దయ్య



పోలవరం ప్రభాతవార్త..06 :మార్చ్ 8న జరిగే శ్రీ భద్రకాళి సమేత వీర స్వామి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఉత్సవ కమిటీ చైర్మన్ అద్దయ్య అన్నారు. బుధవారం పట్టిసీమ రేవు వద్ద విలేకరులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టిసీమ ఉత్సవాలకు సుమారు రెండు లక్షల వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందని వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా చూడవలసిన బాధ్యత అధికారుల పైనే ఉందన్నారు. గోదావరి నది మధ్యలో వెలిసిన ఈ పుణ్యక్షేత్రానికి వచ్చిన భక్తులు గోదావరి నదిలో స్థానాలు ఆచరించి వీరభద్రుని దర్శించుకుంటారన్నారు. గోదావరి నది ప్రాంతంలో పిండ ప్రధానల వద్ద ఎప్పటికప్పుడు పంచాయతీ కార్మికులు శానిటేషన్ కార్యక్రమాలు చేయాలన్నారు. ఈ పట్టిసీమ ఉత్సవానికి సంబంధించి జంగారెడ్డిగూడెం, కొవ్వూరు, తణుకు, రాజమండ్రి నుండి ప్రత్యేక బస్సులు తిరుగుతాయని తెలిపారు. 450 మంది పోలీసులు, 250 మెడికల్ సిబ్బంది, 270 మంది గజతగాళ్లు, ఎన్ డి ఆర్ ఎఫ్ టీం, ఎస్ డి ఆర్ ఎఫ్ టీం లు కూడా ఉత్సవాల్లో పాల్గొంటారు. 50 బోట్లు పెట్టామని ఎప్పటికప్పుడు గోదావరి నదిలో తిరుగుతూ ఉంటారని తెలిపారు. గోదావరి నది ఒడ్డు నుండి పుణ్యక్షేత్రం వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర ఇసుక తేనెలపై భక్తులు నడవడానికి ఇసుక బస్తాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ ఉత్సవాలకు వచ్చిన భక్తులు అధికారులకు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఎంపీడీవో జి శ్రీను, సిఐ మధుబాబు, దేవస్థానం ఈవో సంగమేశ్వర శర్మ, ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, అధికారులు ఉన్నారు.

## సీఎం జగన్ చిత్రపటం బహూకరణ



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : వైసీపీ నాయకుడు జెట్టి గుర్నాథరావుకు ఏరియా ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి సొసైటీ సభ్యుడు రాపోలు భావన రుషి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సీఎం జగన్మోహన్‌రెడ్డి చిత్రపటాన్ని అందజేశారు. ఆయన వెంట నాయకులు ముప్పిడి శ్రీను, శ్యామ్, జీడికంటి రామారావు, హాఫీజ్, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

## కైకలూరులో జనంలోకి జనసేన
### - ఇంటింటా ప్రచారం చేస్తున్న కొల్లి బాబి



కైకలూరు మార్చి 6 (ప్రభాతవార్త) : కైకలూరు నియోజకవర్గంలో జనసేన నాయకులు కొల్లి వరప్రసాద్ ఆధ్వర్యంలో జనంలోకి జనసేన ఇంటింటికి జనసేన కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుంది. బుధవారం కైకలూరు మండలం వింజరం గ్రామంలో ఇంటింటికి జనసేన కార్యక్రమాన్ని నిర్వహించి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ,తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ఆశయాలను మరియు ఉమ్మడి మేనిఫెస్టోను ప్రతి ఇంటికి కరపత్రం రూపంలో అందజేస్తున్నారు. ఈ సందర్భంగా జనసేన నేత బాబీ మాట్లాడుతూ జనంలోకి జనసేన ఇంటింటికి జనసేన కార్యక్రమానికి ఇంత ప్రజాదరణ వస్తుందని ఊహించలేదని, ప్రతి ఒక్కరూ పవన్ కళ్యాణ్ వెంట మరియు కూటమి వెంట నిలబడడానికి అండగా ఉండడానికి సిద్ధంగా ఉన్నారని,రానున్న రోజులు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కూటమి అభ్యర్థిని గెలిపించడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని మాకు తెలియజేస్తున్నారని ఈ రాష్ట్రానికి పవన్ చంద్రబాబు నాయకత్వం అవసరాన్ని ఆవశ్యకతను ప్రజలే మాకు చెప్పడం మాకు ఆశ్చర్యాన్ని కలిగించిందని రానున్న రోజుల్లో కైకలూరు నియోజకవర్గం లో తెలుగుదేశం,జనసేన జెండాలను విజయ బావుటా ఎగరేయడం తథ్యమన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా జనసేన,తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సెంట్రల్ ఆంధ్ర జోనల్ కో కన్వీనర్ నల్లగోపుల చలపతి,పుప్పాల సూర్య ప్రకాష్, రత్నాల వినోద్ కుమార్, కె సాయి నవీన్,గుడివాడ సత్యనారాయణ, తోట సుందర్,పల్లం సాయి, ఆకుల వెంకట రమేష్, పల్లం చందు,ఎం మనోజ్, గుడివాడ కృష్ణ, నాగేశ్వరరావు,గుడివాడ సాంబశివరావు, గొర్ల హేమంత్, జి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చందును కలిసిన రోషన్‌కుమార్



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం గ్రామంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషును టీడీపీ – జనసేన ఉమ్మడి అభ్యర్థి సొంగా రోషన్‌కుమార్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రోషన్‌కుమార్ మాట్లాడుతూ పార్టీ బీసీలకు ఎల్లప్పుడూ పెద్దపీట వేస్తుందన్నారు. బీసీ డిక్లరేషన్ ప్రకటించి బీసీలపై వారికున్న చిత్తశుద్ధి చూపించారన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శేషు మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గ పరిధిలో 87వేల ఓట్లు ఉన్నాయని, పార్టీ గెలుపును నిర్ణయించేది బీసీలని పేర్కొన్నారు. ఆయన వెంట మండవ లక్ష్మణరావు, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు సాయిల సత్యనారాయణ, కుక్కల మాధవరావు ప్రభృతులు ఉన్నారు.

## సహెూద్యోగికి రు.4.25 లక్షల విరాళం



కామవరపుకోట, మార్చి 6, ప్రభాతవార్త : కామవరపుకోట మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న చింతపల్లి ఎలీషా ఇటీవల గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్ లో చేరిన సంగతి విదితమే. ఆపరేషన్ ద్వారా లక్ష రూపాయలు అవసరం అవుతాయని విషయాన్ని తెలుసుకున్న కొందరు ఉపాధ్యాయులు కామవరపుకోట మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, కామవరపుకోట మండలంలో గతంలో పనిచేసిన ఉపాధ్యాయులు, మిత్రుల ద్వారా రు. 4. 25లక్షల విరాళాలను సేకరించినట్లు ఉ పాధ్యాయుడు మళ్ళ నాగేశ్వరావు తెలిపారు. ఈ సేకరించిన రు. 4. 25 లక్షల రూపాయలను బాధిత ఎలీషా కుటుంబ సభ్యులకు మండల విద్యాశాఖ అధికారులు డి. సుబ్బారావు, సిహెచ్. ప్రశాంత్ కుమార్లు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి



పెనుమంట్ర, మార్చి–06, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు శ్రీ వేణుగోపాల జిల్లా పరిషత్ పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఆర్ వెంకటరమణ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థుల అభ్యసన స్థాయిలను మరియు పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధతను గురించి పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జీవితంలో 10వ తరగతి పరీక్షలు అత్యంత కీలకమైనవని అన్నారు. కష్టపడి చదివి వాటిలో ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులకు తరగతుల నిర్వహణ 100% ఉత్తీర్ణత శాతం సాధించడానికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ . చిన్న సూర్యనారాయణ రెడ్డి గారు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజలను ఓటు అడిగి హక్కు వైకాపాకే ఉంది



పోడూరు, మార్చి–06, ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రజలను ఓటు అడిగే హక్కు వైకాపాకే ఉందని వైకాపా పాలకొల్లు నియోజకవర్గ ఇన్చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. బుధవారం మండలంలోని కొమ్ముచిక్కాల, మట్టపర్రు, రావిపాడు, పెనుమదం గ్రామాలలో కొత్తగా నిర్మించిన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గంట పద్మశ్రీ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గుడాలు మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయ సాధన అయిన గ్రామ సచివాలయాలు నిర్మించి ప్రజలకు ఆదర్శవంతమైన పరిపాలనను అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. నవరత్నాలు అమలుచేసి పేదల జీవితాల్లో వైకాపా ప్రభుత్వం వెలుగులు నింపిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో పాలకొల్లు నియోజకవర్గంలో వైకాపా జెండాను ఎగురవేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని గుడాల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ సి కమిషన్ మెంబెర్ చెల్లె%శీ% ఆనంద్ ప్రకాష్, జడ్పిటిసి గుంటూరి పెద్ది రాజు , ఎంపీపీ ఎస్. సుమంగళి సాగర్, పోడూరు మండలం వైకాపా కన్వీనర్ పితాని సత్యనారాయణ , గ్రామ సర్పంచ్ లు తానేటి బాబురావు, దొమ్మటి శ్రీను, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ టీటీడీసీ బాబు తో పాటు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీల చేతుల్లోనే జగన్ ఓటమి తప్పదు
### ఎమ్మెల్యే నిమ్మల



పోడూరు, మార్చి–06, ప్రభాతవార్త: బీసీల చేతుల్లోనే జగన్మోహన్ రెడ్డి ఓటమి తప్పదని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. జనసేన రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి బన్నీ వాసు, టిడిపి జనసేన శ్రేణులతో కలిసి మన పాలకొల్లు– మన రామానాయుడు ఇంటింటి పాదయాత్రను పోడూరు మండలం పెనుమాదం గ్రామంలో నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వంలో అమలు జరిగే పథకాలను ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో తనను గెలిపించాలని ఎమ్మెల్యే రామానాయుడు ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మీద నమ్మకంతో అన్ని వర్గాల ప్రజలు ముఖ్యంగా బీసీలు టిడిపి, జనసేనకు వెన్నంటే ఉండి బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. మంగళగిరిలో జరిగిన బీసీ జయహో సభలో 50 ఏళ్ళ వయసుకే రూ. 4000/- పెన్షన్ పథకం పట్ల బీసీ వర్గాల్లో ఆనందం వ్యక్తం అవుతుందన్నారు. బీసీలను జగన్ దగా మోసం చేశాడు అంటూ టిడిపి ప్రభుత్వంలో స్థానిక సంస్థల్లో 34 శాతం అమలు జరిగిన రిజర్వేషన్ ను 24 శాతానికి తగ్గించారని ఆరోపించారు. ప్రతి ఏటా బీసీ కార్పొరేషన్ కు రూ. 15 కోట్లు చొప్పున ఐదేళ్ల కు 75 కోట్లు ఇస్తానని చెప్పి రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా శివరాత్రి ఉత్సవాలు నిర్వహించాలి



**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** మండలంలోని తాడువాయిలోని శ్రీభద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి వారి ఆలయంలో మమాశివరాత్రి సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పారదర్శకంగా ఉత్సవాలు నిర్వహించాలని జంగారెడ్డిగూడెం డీఎస్పీ రవిచంద్ర తెలిపారు. మండలంలోని తాడువాయి శ్రీవీరేశ్వరస్వామివారి ఆలయాన్ని బుధవారం సాయంత్రం డీఎస్పీ రవిచంద్ర సందర్శించారు. ఆయన వెంట సీఐ రాజేష్, ఎస్సై జ్యోతి బసు ఉన్నారు. ఉత్సవ కమిటి సభ్యులు పాపోలు వెంకటేశ్వరరావు, సత్రం లక్ష్మణరావు, సర్పంచ్,ఎమ్పీటీసీ నందిని తదితరులతో సమావేశం నిర్వహించారు.

## వీఆర్వో సంతకం ఫోర్జరీ చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేయాలి



పెనుమంట్ర, మార్చి–06, ప్రభాతవార్త: మండలంలోని బట్ల మొగుటూరు గ్రామంలో స్థానిక వీఆర్వో సంతకాన్ని ఫోర్జరీ చేసి ఆరు సెంట్లు స్థలాన్ని కబ్జా చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని రాష్ట్ర రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షులు భూపతి రాజు రవీంద్ర రాజు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థలం కబ్జా విషయంపై స్థానిక తహసిల్దారు వారికి, రిజిస్ట్రేషన్ అధికారి వారికి స్థలం రిజిస్ట్రేషన్ ను రద్దు చేయాలని కోరడం జరిగిందన్నారు. ఇలాంటి వ్యక్తులపై రాష్ట్రంలోని వీఆర్వోలు అందరూ అప్రమత్తంగా ఉండాలని రవీంద్ర రాజు సూచించారు. ఇలాంటి పరిణామాలు చోటు చేసుకున్నప్పుడు ఉన్నతాధికారి దృష్టికి సమస్యను తీసుకెళ్లాలని కోరారు.

## ఆచంటలో ఫ్లాగ్ మార్చ్



**పెనుమంట్ర, మార్చి–06, ప్రభాతవార్త: ఆచంటలో రానున్న ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు కేంద్ర పోలీసు బలగాలు, పోలీసులు ఫ్లాగ్ మార్చ్ బుధవారం నిర్వహించాయి. ట్రైనింగ్ డిఎస్పి కటరుకొండ అరవింద్ పెనుగొండ సిఐ నక్క రజిని కుమార్, ఆచంట ఎస్సై రాజ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మార్చ్ కుప్రజలందరూ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించాలని ట్రైనింగ్ డిఎస్పి అరవింద్ ప్రజలను కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల సమాచారం అందించాలని కోరారు.**

## రైతులకు బాసటగా కిసాన్ మోర్చలి



కైకలూరు మార్చి 6 (ప్రభాతవార్త) :ఇన్పుట్ సబ్సిడీ వెంటనే విడుదల చేయాలి అని కిసాన్ మోర్చ ఏలూరు జిల్లా అధ్యక్షులు కీర్తి వెంకట్ రామ్ ప్రసాద్ ఫిబ్రవరి 19 న ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కి ఇవ్వటం జరిగింది. దానికి ప్రభుత్వం స్పందించి నాడు ఇన్పుట్ సబ్సిడీని విడుదల చేయటం కిసాన్ మోర్చ ఏలూరు జిల్లా కృషి ఫలితమే అని సగర్వంగా తెలియపరిచారు. కిసాన్ మోర్చకి బాసటగా నిలబడిన వారి అందరికీ పేరు పేరున హృదయపూర్వక కృతజ్ఞతలు కీర్తి రాంప్రసాద్ తెలిపారు.

## పాలకొల్లు నియోజకవర్గం
### అభివృద్ధి చేయడమే లక్ష్యం : గుడాల



పోదూరు, మార్చి–06, (ప్రభాతవార్త): పోదూరు మండలం జిన్నూరు గ్రామంలో సుమారు రూ.25 లక్షల రూపాయలతో గ్రామ సచివాలయం, రూ.23 లక్షల రూపాయలతో రైతు భరోసా కేంద్రం, రూ. 25 లక్షల రూపాయలు నిర్మించబడిన హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవంలో గుడాల శ్రీహరి గోపాలరావు జిల్లా పరిషత్ చైర్మన్ గంట పద్మశ్రీ తో కలిసి బుధవారం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో గుడాల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పాలకొల్లు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే జగనన్న లక్ష్యం తన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ సి కమిషన్ మెంబెర్ చెల్లె%శీ% ఆనంద్ ప్రకాష్, జడ్పిటిసి గుంటూరి పెద్ది రాజు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ డీటీడీసీ బాబు, ఎంపీపీ సబ్బిలి సుమంగళి, పోదూరు మండలం కన్వీనర్ పితానిసత్యనారాయణ, గ్రామ సర్పంచ్ తానేటి బాబురావు, గ్రామ సర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి, బుజ్జి గారు అధ్యక్షులు సుర్పరాజు భూపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలు అవగాహన సాహిత్యంతో సైబర్ నేరగాళ్ళలో చిక్కవద్దు : ఐజి అశోక్ సూచన

ప్రభాతవార్త–ఏలూరు : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రజల అజాగ్రత్త, అవగాహన రాహిత్యం కారణంగా సైబర్ నేరగాళ్లకు వరప్రదాయనిగా మారిందని ఏలూరు రేంజ్ ఐజి జివిజి.అశోక్ కుమార్ అన్నారు. అందువల్ల ప్రజలు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకొని సైబర్ నేరాల బారిన పడకుండా ఉండాలని సూచించారు. సైబర్ నేరాల నివారణ కోసం ప్రజలకు అవగాహన కల్పించే నిమిత్తం ముద్రించిన గోడ పత్రికను జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతితో కలిసి బుధవారం ఏలూరు రేంజ్ కార్యాలయంలో ఐజి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐజి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగాల పేరుతో జరిగే మోసాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని, ఆన్లైన్ ఉద్యోగాల పేరుతో జరిగే మోసాల పట్ల నిరుద్యోగ యువత అవగాహన పెంచుకోవాలని సూచించారు.

## మండలంలో ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు



కాళ్ల మార్చి 6, (ప్రభాతవార్త) : మండలం జక్కరం గ్రామంలో 43.60 లక్షలు రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం ఉండి నియోజకవర్గ వైసిపి ఇంఛార్జి పి.వి.ఎల్.నరసింహారాజు ఆంధ్రప్రదేశ్ క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాలకొల్లు నియోజవర్గ పరిశీలకుడు పాతపాటి శ్రీనివాస్ రాజు ప్రారంభించారు. లక్ష్మీనరసింహపురం (బొండాడ లంక) లో జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా సుమారు 11.70 లక్షల రూపాయలతో 10 వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంకును ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఉండి నియోజకవర్గ వైసిపి ఇంఛార్జి నరసింహారాజు ప్రారంభించారు. గాంధీనగర%శీ% (మాలవానితిప్ప గ్రామ సమీపాలన) లో ఎన్. ఆర్.ఐ. జి. ఎస్. సహాయ నిధులు ద్వారా సుమారు 10 లక్షల రూపాయలతో 2 సిసి రోడ్ల జిల్లా ప్రజా పరిషత్ సహాయ నిధుల ద్వారా సుమారు 10 లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన ఉండి నియోజకవర్గ వైసిపి ఇంఛార్జి నరసింహారాజు చేశారు. దొడ్డనపూడిలో జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా సుమారు 70.70 లక్షల రూపాయలతో 60 వేల లీటర్ల సామర్థ్యం గల రెండు వాటర్ ట్యాంకులను ఉండి నియోజకవర్గ వైసిపి ఇంఛార్జి నరసింహారాజు చేశారు. కోమటిగుంట గ్రామ పరిధిలో సూర్యారావుపేట లో జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా సుమారు 38.48 లక్షల రూపాయలతో 40 వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక నరసింహారాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోకాళ్ల మండలం ఎంపీపీ, జడ్పిటిసి, ఏఎంసీ చైర్మన్, డైరెక్టర్లు, సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు, డైరెక్టర్లు, మండల పార్టీ కన్వీనర్లు, గ్రామ పంచాయితీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

### అధికారిక లాంచనాలతో పోలీసు జాగిలానికి అంత్యక్రియలు



ప్రభాతవార్త ఏలూరు : గత కొన్ని సంవత్సరాలుగా పోలీస్ శాఖలో సేవలందించిన జాగిలం మృతి చెందడంతో అధికారిక లాంచనాలతో అంత్యక్రియలు పూర్తి చేశారు. అనారోగ్య కారణాలతో డాన్ పోలీస్ జాగిలం బుధవారం మృతి చెందడంతో సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి జాగిలం భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పోలీస్ శాఖలో గత 12 సంవత్సరాలుగా ఈ జాగిలం సహాయ సహకారాలను అందించింది. 2013వ సంవత్సరం జూలై 1వ తేదీన జన్మించిన డాన్ పోలీస్ శునకం ఏలూరు జిల్లాలో 2018 సంవత్సరంలో శిక్షణ కాలంలో డాన్ పోలీస్ శునకం గోల్డ్ మెడల్ సాధించినట్లు ఎస్పీ వివరించారు. అలాగే చేబ్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో జరిగిన డబుల్ మర్డర్ కేసులో దర్యాప్తు సమయం దర్యాప్తు అధికారులు సహాయ సహకారాలు అందించడం, ద్వారక తిరుమల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన బాలిక హత్య కేసులో దర్యాప్తు సమయం దర్యాప్తు అధికారులు సహాయ సహకారాలు అందించడం, కొయ్యలగూడెం హైవేపై కేసులో దర్యాప్తు సమయం దర్యాప్తు అధికారులు సహాయ సహకారాలు అందించగా, భీమడోలు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోబరి కేసులో దర్యాప్తు సమయం దర్యాప్తు అధికారులు సహాయ సహకారాలు అందించి డాన్ శునకం ప్రజల మన్ననలు పొందిందని తెలుపుతూ ఎస్పీ సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ జి.స్వరూప రాణి, ఏఅర్ అదనపు ఎస్పీ ఎస్ఎస్.శేఖర్, ఏఅర్ అర్ఐ పవన్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

## ఎన్నికల నిర్వహణలో సెక్టర్ అధికారులదే కీలక బాధ్యత...



ఉండి: మార్చి 6, ప్రభాత వార్త : ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారుల బాధ్యత కీలకమైనదని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అవగాహన చేసుకుని ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి తెలిపారు. ఉండి ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో ఉండి నియోజకవర్గం సెక్టార్ అధికారులు, పోలీస్ అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి ఎన్నికల శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. భారత ప్రభుత్వ ఎన్నికల సంఘం నియమ నిబంధనలను క్షుణ్ణంగా తెలుసుకొని ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు. సెక్టార్ అధికారుల పరిధిలోని పోలింగ్ స్టేషన్లను ఒకటికి, రెండుసార్లు పరిశీలించుకుని సిద్ధంగా ఉండాలన్నారు. అలాగే పోలింగ్ స్టేషన్ లకు చేరుకోడానికి బస్సు రూట్ మార్గాన్ని నిశితంగా పరిశీలించుకోవాలని, అదే మార్గంలో రాకపోకలను కొనసాగించాల్సి ఉంటుందని ఇందులో మార్పుకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతించడం జరగదని స్పష్టం చేశారు. వారి సెక్టార్ పరిధిలో కొన్ని స్వతంత్ర నిర్ణయాలు తీసుకోవడానికి మెజిస్ట్రేట్ పవర్స్ ఉపయోగపడతాయన్నారు. గత ఎన్నికల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రతి విషయంలో అప్రమత్తతో మెలగాలని సూచించారు. ఈ నేపథ్యంలోనే జిల్లా జాయింట్ కలెక్టర్ అధికారులకు, సెక్టర్ అధికారులకు, దిశా నిర్దేశం చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఉండి నియోజకవర్గం సెక్టారు అధికారులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యానాదుల సమస్యలు పరిష్కారం లో పాలకులు విఫలం :సి పి ఎం



భీమవరం మార్చి 6 :స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలుగడచిన ఇంతవరకు అట్టడుగు అనగారిన యానాదులు సమస్యలను పరిష్కరించడంలో అధికారులు పాలకులు, ఘోరంగా విఫలమయ్యారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బి బలరాం ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద 29 వ వార్డు ప్రకాష్ నగర్ లో డ్రైనేజీ,ఇళ్ల పట్టాలు, కరెంటు పోల్స్, వ్యక్తిగత మరుగుదొడ్లు, ఏడవ వార్డు గాంధీనగర్లో వ్యక్తిగత మరుగుదొడ్లు, స్థలం ఉన్న వారికి ఇల్లు నిర్మాణం, కమ్యూనిటీ హాల్ నిర్మాణం పైప్ కనెక్షన్లు ఇవ్వాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి బి బలరాం మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న దళితులు జీవితాలు బాగుపడటం లేదని ఎన్నికలు వచ్చినప్పుడు ఓట్లు దండుకొని వెళ్లిపోయిన పాలకులు దళితులు సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ దళితులకు కనీస మౌలిక సదుపాయాలు లేకుండా జీవిస్తున్నారని, వారి సమస్యలు అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని ఆయన తెలిపారు. ఇప్పటికీ గిరిజన మైదానం వాసుల కు ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ నిధులను దళితులకు కేటాయించకుండా, ఆ నిధులను దారిమళ్లిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనేకసార్లు అధికారులు దృష్టికి వారి యొక్క సమస్యల్ని తీసుకొచ్చిన ఇంతవరకు యానాదుల సమస్యలు పరిష్కారం కాలేదని ఆయన అన్నారు. ప్రకాష్ నగర్ కాలనీ సమస్యలు గాంధీనగర్ యానాదుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఆయన స్పందించి ఈ సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా నేను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్నం కార్యదర్శి బి వాసుదేవరావు, నాయకులు డి త్రిమూర్తులు డి నాగు సంజీవరావు, వీరయ్య దుర్గారావు, మరియమ్మ,ఏడుకొండలు, వీరయ్య కొండమ్మ,సామ్యూల్ రాజు, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## తేతలి , కొనాలలో ప్రజాదీవెన పాదయాత్ర



అత్తిలి – మార్చి 6( ప్రభాత వార్త ):ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగనే భవిష్యత్, దిశ, దశ మార్చగల సమర్థ నాయకుడు అని రాష్ట్ర పౌర సరఫరాల, వినియోగదారులు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. తణుకు రూరల్ మండలం తేతలి, కోనాల, దువ్వ గ్రామంలో నిర్వహించిన ప్రజా దీవెన పాదయాత్ర, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంత్రి చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల సంక్షేమ కోరుతూ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల ద్వారా కేవలం టీడీపీ నాయకులే దోచుకుని పంచుకున్నారని చెప్పారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం ప్రజలందరికీ అర్హతే ప్రామాణికంగా అందజేస్తున్నామని చెప్పారు.గత టీడీపీ ప్రభుత్వంలో తేతలి గ్రామంలో కేవలం రూ. 5 కోట్ల 82 లక్షల మాత్రమే అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశారు. మన ప్రభుత్వం ఒక్క తేతలి గ్రామంలోనే రూ.66 కోట్ల 75 లక్షల విలువైన అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించామని చెప్పారు. గతంలో ప్రజలకు చెందాల్సిన అనేక సంక్షేమ పథకాల సొమ్ములు టీడీపీ నాయకులు దోచేసుకున్నారని చెప్పారు. గతంలో దోచుకున్నది చాలక ఇప్పుడు మళ్లీ ఓట్లు అడుగుతూ ఏ మొహం పెట్టుకుని గ్రామాల్లో తిరుగుతున్నావని మాజీ ఎమ్మెల్యే టీడీపీ అభ్యర్థిని మంత్రి ప్రశ్నించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సిద్ధం సభలను చూసి పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్న చందంగా బీసీ గర్జనలు పెట్టారని, అయితే అసభకు మూడు జిల్లాల నుంచి కేవలం 20 వేల మంది మాత్రమే వచ్చారని చెప్పారు. ప్రభుత్వం పట్ల ప్రజలలో వున్న ఆదరణను తేతలిలో తన పాదయాత్రను చూసైనా బుద్ధి తెచ్చుకోవాలని మంత్రి ధ్వజమెత్తారు. గతంలో గ్రామాల్లోని ప్రజలకు డబ్బుల్లేక వడ్డీ వ్యాపారుల హడావిడి ఎక్కువగా వుండేదని, కానీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వలన వడ్డీ వ్యాపారుల బెడద లేదన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కోట నాగేశ్వరరావు, ఎంపీపీ రుద్ర ధనరాజు, జెడ్పీటీసీ సభ్యురాలు ముళ్లపూడి అన్నపూర్ణదేవి, మండల పార్టీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు, కోట స్వామీజీ, మండల ఉపాధ్యక్షుడు సరెళ్ల వీరతాత, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ మెహర్ అన్సారీ, అత్తిలి మండల పార్టీ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, వైస్ ఎంపీపీ గారపాటి పద్మజ, సొసైటీ అధ్యక్షుడు పి సతీష్ రాజు, వీరవల్లీ పూర్ణ, జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ జిలానీ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగం అనందకుమార పాల్గొన్నారు.

### సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం



ప్రభాతవార్త–ఏలూరు : సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమైందని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం స్థానిక సురేష్ చంద్ర బహుగుణ స్కూలు కాంపౌండ్ లో ఉన్న పోలీస్ కళ్యాణ మండపంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఏపీఎన్జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మావతి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మహిళలను ఉద్దేశించి జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి చెందితే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని కుటుంబాలు అభివృద్ధి చెందితే, రాష్ట్రం, దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని పేర్కొన్నారు. అందుకే మహిళలపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తూ ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తున్నాయన్నారు. కుటుంబాలను నిలబెట్టడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్న మహిళల ఆలోచనలకు గౌరవం ఇవ్వాలన్నారు. గతంతో పోల్చితే విద్య, స్వేచ్ఛ, సమానత్వం పరంగా మహిళలు ఎంతో అభివృద్ధి చెందారని అన్నారు. స్వతంత్రంగా నిర్ణయం తీసుకునే స్వేచ్ఛ, ఆర్థిక స్వేచ్ఛ మహిళా సాధికారత దిశగా నడిపిస్తాయని అన్నారు. విద్య అనేది ఎదుగుదలకు ఎంతో ముఖ్యమని, పురుషులతో సమానంగా కుమార్తెలను తల్లిదండ్రులు బాగా చదివించాలని, పిల్లల చదువు కోసం రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను అమలు చేస్తోందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతర్జాతీయంగా, దేశీయంగా మహిళలు ఉన్నత స్థానాల్లో ఉన్నారని అవకాశాలను అందిపుచ్చుకొని సామర్థ్యాలను చాటి చెబుతున్నారని పేర్కొన్నారు. మహిళ అంతర్జాతీయ దినోత్సవం రోజున మహిళల త్యాగాలు, విజయాలను గుర్తించేందుకు ఈ వేడుకలు ఉపయోగపడతాయన్నారు. ఏ కుటుంబంలో అయితే మహిళలను బాగా అర్థం చేసుకుంటారో ఆ కుటుంబం అభివృద్ధిలోకి వస్తుందని వెల్లడించారు.

## తెదేపా జనసేనలతోనే బీసీల అభివృద్ధి - తోట సీతారామలక్ష్మి.



భీమవరం టౌన్ మార్చి 6ప్రభాతవార్త :వెనుకబడిన కులాల అభివృద్దే లక్ష్యంగా తెలుగుదేశం జనసేనపార్టీలు అంకితభావంతో పనిచేసేందుకు సాక్ష్యమే టిడిపి జనసేన అధినేతలు చంద్రబాబు పవన్ కళ్యాణ్ ప్రకటించిన బీసీ డిక్లరేషన్ అని పశ్చిమగోదావరిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి ప్రకటనలో తెలిపారు. వైసిపి జగన్ పాలనలో 26 వేల మంది బీసీలపై అక్రమ కేసులు బనాయించారని 300 మంది బిసి వర్గాల వారిని హత్య చేసినందునే బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకువచ్చారన్నారు.తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ నెలకు 35 రూపాయలతో ప్రారంభించిన పింఛన్లను చంద్రబాబు 2 వేలు రూపాయలు పెంచి పేద ,మధ్య తరగతి ప్రజలను ఆదుకున్నారని త్వరలో అదే పెన్షన్లను 4 వేల రూపాయలకు పెంచేది ప్రభుత్వమేనన్నారు.జయహెూ బీసీ సభలో రానున్న చంద్రబాబు పవన్ కళ్యాణ్ బీసీలకు 50 ఏళ్లకే పింఛన్, 1.50 లక్షల కోట్ల రూపాయలతో ఉప ప్రణాళిక ప్రకటించినందుకు చంద్రబాబు పవన్ కళ్యాణ్ లకు రాష్ట్ర వ్యాప్తంగా బీసీ నాయకులు కృతజ్ఞతలు తెలుపుతున్నారనన్నారు.వైసిపి ప్రభుత్వం 75 వేలకోట్ల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించినందున రానున్న చంద్రబాబు ప్రభుత్వంలో బీసీ సబ్ ప్లాన్ నిధులను బీసీలకే వినియోగించేలా చంద్రబాబు చట్టాన్ని రూపొందించనున్నారని వైసీపీ ప్రభుత్వంలో జగన్ ఆదరణ లాంటి 30 పథకాలను రద్దు చేశారని రూ 5 వేల కోట్ల రూపాయలతో ఆదరణ పథకం కింద నూతన ఆధునిక పరికరాలను యంత్రాలను రానున్న తెదేపా జనసేన ప్రభుత్వం అందిస్తాయని తెలిపారు. జగన్ ప్రభుత్వం స్థానిక సంస్థలలో ఉన్న బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుండి 24 శాతానికి తగ్గించి 16,800 బీసీల పదవులకు అన్యాయం చేయడం వల్ల త్వరలో ఏర్పడబోయే చంద్రబాబు ప్రభుత్వం చట్టసభలో బీసీలకు 33 శాతం రిజర్వేషన్స్ కల్పిస్తూ తీర్మానం చేసి కేంద్రానికి పంపనున్నారని తెలిపారు.ప్రభుత్వ అన్ని నామినేటెడ్ పదవులలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ తక్కువ జనాభాతో ఎన్నికలలో పోటీ చేయలేని వర్గాల వారికి కోఆప్షన్ సభ్యులుగా నియమించనున్నారని చట్టపరంగా కుల గణన నిర్వహించడం శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరీ చేయడం అన్ని విద్యా పథకాలను పునరుద్ధించడం ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం కాలంలోనే కమ్యూనిటీ హాల్స్, బీసీ భవనాల నిర్మాణం పూర్తి చేస్తారన్నారు. చంద్రన్న బీమా పథకం కింద 10 లక్షల రూపాయలు,బీసీల ఆర్థిక అభివృద్ధికి స్వయం ఉపాధి ప్రోత్సకాలను పునరుద్దిస్తూ 10 వేల కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం,పెళ్లి కానుక కింద లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయనున్నందున బీసీలంతా త్వరలో జరగనున్న ఎన్నికలలో తెదేపా జనసేన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## ఎమ్మెల్యేగా ఆస్తులు అమ్ముకున్నా..,
## గెలిపించే బాధ్యత మీదే: ఎమ్మెల్యే నిమ్మల



పోదూరు, మార్చి 06,ప్రభాతవార్త: రాబోయే ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించే బాధ్యత మీదేనని, కష్టపడి సంపాదించుకున్న ఆస్తులను అమ్ముకున్నానే గాని అక్రమ మార్గాన రూపాయి కూడా సంపాదించలేదని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన పోదూరు మండలం పెనుమదం గ్రామంలో బుధవారం టిడిపి బూత్ కమిటీ కన్వీనర్లు, సేవామిత్ర సభ్యులు, ముఖ్య టిడిపి నాయకులతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. భూకబ్జాలు, ఇసుక టెండర్లు, మద్యం టెండర్లు వంటి అక్రమ వ్యాపారాలు జోలికి ఏనాడు వెళ్లలేదని స్పష్టం చేశారు. రాజకీయాల్లో ఒకసారి ఎమ్మెల్యేగా చేస్తే ఏ విధంగా ఉంటారో మీకు తెలుసునని, రెండుసార్లు ఎమ్మెల్యేగా చేసిన అందుకు భిన్నంగా ఉన్నానని ఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు. ఓటమిని దరికి రానీయకుండా అహర్నిశలు ప్రజలకు అందుబాటులో ఉంటూ పని చేస్తున్నానని అన్నారు. మాట ఇస్తే ప్రాణానికి ముప్పు వచ్చినా లెక్క చేయకుండా చేస్తాననే నమ్మకం, విశ్వాసం అన్ని వర్గాల ప్రజల్లో ఉందన్నారు. గెలుపు అనే లక్ష్యంతోనే పని చేస్తున్నానని అందుకు మీరంతా కష్టించి పని చేస్తూ మంచి మెజార్టీతో విజయం చేకూర్చాలనిఎమ్మెల్యే రామానాయుడు అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ తానేటి బాబు రావు, జనసెన నాయకులు గవర ఉదయ శ్రీనివాస్ (బన్నీ వాసు), బోనం చిన్నబాబు, తుల రామలిగేశ్వరరావు, గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, పెన్మత్స రామబద్రరాజు, కడలి ఆంజనేయులు, దేవరపు దొరబాబు, పాలా నాగలక్ష్మి, విప్పర్తి శారద, ఏళ్ళమిల్లి వెంకటరావు, జక్కంశెట్టి నాగరాజు, బోసుపముల నాగరాజు, గెద్దడ రాంబాబు, తంగెళ్ళ సత్యనారాయణ, జనసెన నాయకులు బోనం చిన్నబాబు, తుల రామలిగేశ్వరరావు, ఎంపీటీసీ మనేపల్లి శ్రీధర్, నామవరపు రవి కుమార్ (ఎన్ ఆర్ కె ), ఉన్నమాట్ల ప్రేమ్, జుత్తిగా రియ, తదితర నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలి
### - గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో డాక్టర్ కామినేని సురేఖ



కైకలూరు మార్చి 6 (ప్రభాతవార్త) విద్యార్థి దశ నుండే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని డాక్టర్ కామినేని సురేఖ తెలిపారు. బుధవారం కైకలూరు పట్టణంలోని భాష్యం పాఠశాలలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో డాక్టర్ సురేఖ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు పట్టాలు మరియు ధ్రువీకరణ పత్రాలు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు స్ట్రీట్ ఫుడ్ కు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు చూసుకోవాలని, ఇంటి వద్ద ఆహారం తయారు చేసుకుంటే ఎటువంటి ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. అంతేకాకుండా చిన్నారులు పాఠశాలల నుండి ఇంటికి రాగానే మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని కోరారు. ప్రిన్సిపాల్ బి. రామాంజనేయులు మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అందరూ ప్రోత్సహిస్తూ, ఉత్తమ సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పిల్లలను కాబోయే శాస్త్రవేత్తలు అని చాలామంది అంటారని, వారిలో ప్రశ్నించే తత్వం ఎక్కువ ఉంటుందని కాబట్టి తల్లితండ్రులు ఎప్పటికప్పుడు వారికి అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ప్రశ్నించే తత్వం ప్రోత్సహించాలన్నారు. ప్రథమంగా విద్యార్థులు ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ సురేఖ కు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఛాంప్స్ హెచ్ ఎం. ఎమ్. సాయి లావణ్య, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వాడిగా వేడిగా సాగిన కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం

**-అధికార, ప్రతిపక్ష కార్పొరేటర్ల మధ్య మాటల యుద్ధం**

**-ఓపెన్ స్పేస్ స్థలాల కేటాయింపుపై రసాభాస**

**-కోర్టు ఆదేశాలు ధిక్కరిస్తున్నారన్న టిడిపి కార్పొరేటర్లు**

**-కార్పొరేషన్ బడ్జెట్ రూ.243 కోట్లతో ఆమోదం**





ప్రభాతవార్త–ఏలూరు : ఏలూరు నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం అద్యంతం రసాభాసగా సాగింది. వివిధ అంశాలపై అధికార, ప్రతిపక్ష కార్పొరేటర్ల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. నగరంలో స్మశానాల అభివృద్ధికి కేవలం రూ.50 లక్షల మాత్రమే కేటాయించడాన్ని ప్రతిపక్ష కార్పొరేటర్లు తప్పుబట్టారు. నగరంలో అనేక స్మశానాల్లో కనీస సదుపాయాలు లేవని అందువల్ల స్మశానాల అభివృద్ధికి మూలధనంలో మరింత నిధులు కేటాయించాలన్నారు. అదే విధంగా వివిధ కుల సంఘాలకు కేటాయించే స్థలాలపై తీవ్రస్థాయిలో వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి. తంగెళ్ళమూడిలోని 119/1బి పార్టులో గల రిజర్వుడ్ ఓపెన్ స్పేస్ (పార్కుకు) కేటాయించిన కామన్ స్థలాన్ని కుల సంఘాలకు చేయించడాన్ని టిడిపి కార్పొరేటర్లు తప్పుబట్టారు. దీంతో అధికార పార్టీ డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్ బాబు, కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎం ఆర్. పెదబాబు, మున్నుల జాన్ గురునాథ్ లు ఈ స్థలాలు కేటాయింపు సబబేనంటూ వాదనకు దిగారు. అజెండాలో 17వ అంశంగా పొందుపర్చిన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కేటాయించే రిజర్వు స్థలాలపై సుప్రీంకోర్టు, హైకోర్టు ఉత్తర్వులు వున్నప్పటికీ ఆ ఆదేశాలను బేఖాతరు చేస్తూ పాలకవర్గం ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకోవడం కోర్టు ధిక్కారణ క్రిందకు వస్తుందని టిడిపి కార్పొరేటర్లు కర్రి శ్రీనివాస్, పప్పు ఉమామహేశ్వరరావు, శారదలు వ్యతిరేకించారు. దీంతో కౌన్సిల్ సమావేశంలో అధికార, ప్రతిపక్ష కార్పొరేటర్ల మధ్య తీవ్రస్థాయిలో వాదనలు చోటు చేసుకున్నాయి. దీంతో కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్. పెదబాబు కలగజేసుకుని మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆళ్ళ నానికి అయా కులాల నేతలు విజ్ఞప్తి చేశారని, తమ కార్యకలాపాలు నిర్వహించుకోవడానికి కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి స్థలాలు కేటాయించమని కోరడంతో అళ్ళనాని సూచనల మేరకు మరో రెండు రోజుల్లో ఆయా గౌడ సంఘం, తూర్పు కాపు, ఆర్యవైశ్యుల సంఘాలకు కమ్యూనిటీ హాల్ నిర్మాణాల కోసం అజెండాలో పొందుపర్చిన ప్రాంతంలోనే శంఖుస్థాపనలు చేస్తామని, దీనిని ఎవ్వరూ అడ్డుకోలేదని కౌన్సిల్లో ప్రకటించడంతో ఆ అంశాన్ని పాలకవర్గం ఆమోదించింది. బుధవారం ఏలూరు నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం మేయర్ షేక్ నూర్జహాన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో 2024 2025 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన బడ్జెట్ ను పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. 2024–25 సంవత్సరానికి ప్రారంభపు నిల్వగా రూ.46 కోట్ల 39 లక్షల 92 వేలు చూపించగా వివిధ పద్దుల క్రింద బడ్జెట్లో జమలను రూ.197 కోట్ల 44 లక్షల 20 వేలు రూపాయలు సమకూరుతాయనే అంచనాలతో కలిపి మొత్తం ప్రారంభ నిల్వతో రూ.243 కోట్ల 84 లక్షల 12 వేల రూపాయలను బడ్జెట్లో ప్రతిపాదించగా పాలకవర్గం ఆమోదించింది. అదే విధంగా ఈ బడ్జెట్లో 2024–25 సంవత్సరానికి గాను ఖర్చులు క్రింద రూ.233 కోట్ల 52 లక్షల 45 వేలు అంచనా వేయగా, ముగింపు నిల్వగా రూ.10 కోట్ల 31 లక్షల 67 వేలు చూపించారు. ప్రధానంగా ఏలూరు నగరపాలక సంస్థలో విలీనమైన ఏడు పంచాయతీలతో కలిపి ఈ ఏడాది ఆస్తి పన్ను రూపంలో రూ.40 కోట్లు ఆదాయం సమకూరుతుందని బడ్జెట్లో అంచనా వేశారు. అలాగే మూలధనం పనులకు రూ.16 కోట్ల 22 లక్షలు కేటాయించగా వీటిలో అస్మశాన వాటికల అభివృద్ధికి రూ.50 లక్షలు మాత్రమే కేటాయించడంపై ప్రతిపక్ష కార్పొరేటర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. అదే విధంగా ఈ ఏడాది ప్రభుత్వం నుండి, వివిధ పథకాల క్రింద రూ.121 కోట్ల 10 లక్షల 90 వేలు రూపాయలు నిధులు విడుదలవుతాయని బడ్జెట్లో అంచనాలను చూపించారు. అలాగే కార్పొరేషన్ పాఠశాలల్లో పనిచేస్తున్న 30 మంది స్వీపర్లకు రీయంబర్స్మెంట్ క్రింద నెలకు రూ.4 వేలు వేతనాలు చెల్లించాలని డిఎంఏ ఆదేశాల మేరకే ఇచ్చామని ప్రతిపక్ష కార్పొరేటర్ల ప్రశ్నకు ఎస్ఎంఆర్. పెదబాబు సమాధానమిచ్చారు.

**-నగరాభివృద్ధిలో రాజీపడే ప్రసక్తే లేదు : మేయర్ :**

ఏలూరు నగరాభివృద్ధికి మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ళనాని ఆధ్వర్యంలో రాజీలేకుండా ముందుకు సాగుతున్నామని నగర మేయర్ షేక్ నూర్జహాన్ అన్నారు. కార్పొరేషన్ సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించిన మేయర్ నూర్జహాన్ పాలకవర్గాన్ని ఉద్దేశించి మాట్లాడారు. గతంలో ఎన్నడూ చూడని అభివృద్ధి గత నాలుగున్నరేళ్ళలో ఎమ్మెల్యే ఆళ్ళనాని ఆధ్వర్యంలో చేసి చూపించామన్నారు. కొన్ని వందల కోట్లతో ఏలూరు నగరంలో రోడ్లు, డ్రైయినేజీలతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. ప్రణాళికా బద్ధంగా నగరాభివృద్ధికి పాలకవర్గం కృషి చేస్తుందని చెప్పారు. ఏలూరు నగరాభివృద్ధి విషయంలో ఎటువంటి అపోహలకు తావులేకుండా నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేస్తున్నామని చెప్పారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ఏలూరు నగరం ఎంతో వేగంగా అభివృద్ధి చెందిందని మేయర్ నూర్జహాన్ చెప్పారు.

**-ఓపెన్ స్పేస్ స్థలంపై అధికార పక్షంతో ప్రతిపక్షం రగడ**

అజెండాలో 17వ అంశంగా చేర్చిన కుల సంఘాలకు కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు కేటాయింపు స్థలాలు సుప్రీంకోర్టు, హైకోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేసినట్లే అవుతుందని టిడిపి కార్పొరేటర్లు పప్పు ఉమామహేశ్వరరావు, కర్రి శ్రీనివాసరావులు విమర్శించారు. డిటిసిపిలో రిజర్వు స్థలాన్ని కేవలం పార్కు ఆట స్థలం క్రింద మాత్రమే వినియోగించాలని ప్రభుత్వ నిబంధనలు వున్నప్పటికీ వాటిని లెక్క చేయకుండా ఆయా కుల సంఘాలను మోసం చేస్తూ గౌడ, తూర్పుకాపు, ఆర్యవైశ్యులకు కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు స్థలాలు కేటాయిస్తామని తీర్మానించడం దారుణమన్నారు. అలాగే ఏలూరు నగరపాలక సంస్థ ఎదురుగా వున్న దామరాజు పార్కు ఆక్రమణకు గురైనప్పటికీ కార్పొరేషన్ పాలకవర్గం, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వారి పనితీరుకు అద్దం పడుతుందని పప్పు ఉమామహేశ్వరరావు విమర్శించారు. 2006వ సంవత్సరంలో రూ.22 లక్షలతో ఈ పార్కును ఎంతో సుందరంగా నిర్మించగా నేడు నిరాదరణకు గురై ఆక్రమణలతో నిండిపోయిందన్నారు. అలాగే బిర్లాభవన్లో సెంటర్లో చందన బ్రదర్స్ ప్రక్కనే వున్న మున్సిపల్ కాంప్లెక్స్ నిబంధనలకు విరుద్ధంగా దుకాణాన్ని ఒక లీజుదారుడు పగులకొట్టి డూప్లెక్స్ కట్టడానికి అనుమతి ఎవరిచ్చారని విమర్శించారు. అంతేకాకుండా మెయిన్ మార్కెట్లో గత కొన్నేళ్ళుగా సుమారు 30 దుకాణాలు ఖాళీగానే వుంటున్నాయన్నారు.

**-కార్పొరేషన్ సమావేశాల్లో అనవసర వ్యక్తులకు అందలం**

ఏలూరు నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం జరుగుతున్న సమయంలో కేవలం పాలకవర్గం, అధికారులు మాత్రమే హాజరుకావాల్సి వుంటుంది. అయితే ఏలూరు నగరపాలక సంస్థలో మాత్రం ఇందుకు విరుద్ధంగానే నడుస్తుంది. సర్వసభ్య సమావేశాల సమయంలో కార్పొరేటర్ల అనుచరులు, మహిళా కార్పొరేటర్ల భర్తలు కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో ఎంతో దర్జాగా ఆశీనులై కుర్చుంటున్నప్పటికీ ఇటు పాలకవర్గంగాని, అటు అధికారులుగాని ఈ విధానాన్ని అరికట్టలేకపోవడం పట్ల అనేక మంది విమర్శలు గుప్పిస్తున్నారు. వాస్తవానికి స్థానిక సంస్థల్లో సర్వసభ్య సమావేశాలకు ఎంతో ప్రాముఖ్యత వుంటుంది. అటువంటి సమావేశాల్లో సైతం నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరించడం పట్ల సర్వత్రా తీవ్ర విమర్శలకు దారితీస్తుంది.

## ముగ్గురు పేసర్లతో ధర్మశాల టెస్ట్‌కు
# టీమిండియా రెడీ!



**ధర్మశాల:** ఇంగ్లండ్ భారత్ జట్లమధ్య జరగనున్న చివరి టెస్టుమ్యాచ్‌కోసం భారత జట్టు సిద్ధం అయింది. కర్ణాటక బ్యాటర్ దేవ్‌దత్ పడిక్కల్ టెస్టుజట్టులోకి ఎంట్రీ ఇచ్చే ఛాన్స్ ఉంది. తొలి టెస్టుతర్వాత కెఎల్‌రాహుల్ స్థానంలో రజత్‌పటిదార్‌ను జట్టులోకి తీసుకున్నారు. వరుసగా మూడు టెస్టుల్లో ఛాన్స్ వచ్చినా పాటిదార్ ఆకట్టుకోలేకపోయాడు. దీనితో ఆతడిని తప్పించి పడిక్కల్‌ను జట్టులోకి తీసుకుంటారన్న ప్రచారం జరుగుతోంది. చివరిటెస్టులో పడిక్కల్ ఆడితే ఈసిరీస్‌ద్వారా అరంగేట్రంచేసిన ఐదో భారతక్రికెట్ అవుతాడు. ఇప్పటికే రజత్ పాటిదార్, సర్ఫరాజ్‌ఖాన్, ధ్రువ్‌జురేల్ ఆకాశ్‌దీప్ ఈ సిరీస్‌ద్వారా టీమిండియాలో అడుగుపెట్టారు. నాలుగో టెస్టులో బుమ్రాకు విశ్రాంతి కల్పించడంతో బెంగాల్‌పేసర్ ఆకాశ్‌దీప్‌ను చివరి టెస్టులో పక్కనపెట్టే అవకాశం ఉంది. ఇముగ్గురుపేసర్లతో ఆడాలనిచూస్తే మాత్రంకుల్దీప్ యాదవ్‌స్థానంలో బుమ్రా బరిలోకి వస్తాడు. సూపర్‌ఫామ్‌లో ఉన్న యశస్విజైస్వాల్ నాలుగు టెస్టుల్లో 93.57 సగటుతో 655 పరుగులుచేసాడు. కెప్టెన్ రోహిత్ చివరి టెస్టులోనూ ఓపెనర్లుగా బరిలోకి దిగడం ఖాయమే. హైదరాబాద్ టెస్టులో విఫలం అయినా విశాఖ టెస్టులో శతకంతో ఫామ్‌లోకి వచ్చిన శుభ్‌మన్‌గిల్ నాలుగో టెస్టు చివరివరకూ క్రీజ్‌లో ఉండి జట్టును గెలిపించాడు. ఈసిరీస్‌లో 48.85సగటుతో 342 పరుగులు చేసిన గిల్ చివరిటెస్టులోనూ మూడోస్థానంలో రావచ్చు. నాలుగోప్లేస్‌లో మాత్రం దేవ్‌దత్ పడిక్కల్ ఆడవచ్చని చెపుతున్నారు. రంజీట్రోఫీలో కర్ణాటక తరపున ఆరు ఇన్నింగ్స్‌లో 556 పరుగులుచేసాడు. ఐదో స్థానంలో సర్ఫరాజ్‌ఖాన్ బరిలోకి దిగుతాడు. ప్రస్తుత సిరీస్‌లో 217 పరుగులుచేయడంతోపాటు 17 వికెట్లుతీసిన రవీంద్రజడేజా ఆరోప్లేస్‌లో వస్తాడు. 8వ ప్లేస్‌లో రవిచంద్రన్ అశ్విన్, 9వ స్థానంలో కుల్దీప్‌యాదవ్ లేదా ఆకాశ్‌దీప్ పదో స్థానంలో మహ్మద్‌షిరాజ్, పదకొడో ప్లేస్‌లో బుమ్రాలు బరిలోకి వస్తారు. పేస్‌కు అనుకూలించే ధర్మసాల పిచ్‌పై బుమ్రా, సిరాజ్‌ల బౌలింగ్ ఇపుడు కీలకం.



## జలపాతాల్లో ఇంగ్లీష్ క్రికెటర్ల జలకాలు!

**ధర్మశాల:** ఐదు మ్యాచ్‌ల టెస్టుసిరీస్‌కోసం భారత్‌లో ఉన్న ఇంగ్లండ్‌క్రికెట్ జట్టు చివరి టెస్టుమ్యాచ్‌కోసం ధర్మశాల చేరుకుంది. మ్యాచ్‌కుముందు లభించిన విరామ సమయాన్ని ఇంగ్లండ్‌క్రికెటర్లు వినియోగించుకుంటున్నారు. ప్రకృతి ఒడిలోసేద తీరుతూ విరామసమయం ఆస్వాదిస్తున్నారు. ఇంగ్లండ్ వెటరన్ బౌలర్ జేమ్స్ ఆండర్సన్ సహచర క్రికెటర్లతోకలిసి స్థానిక జలపాతంలో రీఫ్రెష్ అయ్యాడు. ఇక్కడి వాతావరణం వారికి బాగాకనెక్ట్ అయింది. హిమాచల్‌ప్రదేశ్ శీతల రాజధాని అయిన ధర్మశాల ఇంగ్లండ్ వాతావరణానికి చాలా దగ్గరగా ఉంటుంది. ఈ ప్రాంతంప్రకృతి సౌందర్యానికి పెట్టిందిపేరు. ఇక్కడ జలపాతాలు, ఎత్తయినమంచుకొండలు, భూతల స్వర్గాన్ని తలపిస్తాయి. అందుకే ఈప్రాంతానికి చేరినవెంటనే ఇంగ్లీష్‌క్రికెటర్లు జలపాతంలో జలకాలాడుతూ సేదతీరారు. ధర్మశాలపరిసరాల్లోని జలపాతాలు, ఎత్తయినమంచుకొండలు భూతల స్వర్గాన్ని తలపిస్తుంటాయి. అందుకేనేమో ఇంగ్లీషు క్రికెటర్లకు ఈప్రాంతం బాగా నచ్చేసింది.

## అక్షయ్ బౌలింగ్‌లో సిక్సర్ బాదిన క్రికెట్ దిగ్గజం సచిన్!

**ముంబయి:** లోకల్ ట్యాలెంట్‌ను వెలికితీసే లక్ష్యంతో ఆవిర్భవించిన ఇండియన్‌స్ట్రీట్ ప్రీమియర్ టి10 లీగ్ తొలిరోజు క్రికెట్, సినీరంగ దిగ్గజాల సమక్షంలో ప్రారంభం అయింది. లాంఛనంగాప్రారంభించేందుకు అక్షయ్‌కుమార్ వేసిన బౌలింగ్‌లో క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ సిక్సర్ బాదేశాడు. తొలిరోజు టోర్నీకి సచిన్‌తోపాటు తమిళనటుడు సూర్య, అక్షయ్‌కుమార్, టాలీవుడ్ యువ నటుడు రామ్‌చరణ్‌లు పాల్గొన్నారు. టోర్నీ ప్రారంభానికి ముందు వీరందరితో ట్రిపుల్ ఆర్ సినిమాలోని నాటునాటు పాటకు స్టెప్పులు వేసారు. సచిన్ సారథ్యంలోని టీమ్ మాస్టర్స్ ఎలెవెన్ జట్టు అక్షయ్‌కుమార్ నేతృత్వంలోని టీమ్ ఖిలాడీతో ప్రాక్టీస్ మ్యాచ్ ఆడింది. ఈ మ్యాచ్‌లో సచిన్ అమిర్‌హుసేన్ అనే దివ్యాంగ క్రికెటర్‌తో కలిసి ఇన్నింగ్స్ ప్రారంభించాడు. అక్షయ్‌కుమార్‌వేసిన తొలి ఓవర్‌లోనే సచిన్ భారీ సిక్సర్ బాదాడు.






## హెల్త్ ఎమర్జెన్సీవల్లనే అశ్విన్ ఇంటికి వచ్చాడు..
### -సతీమణి ప్రీతి వివరణ

**చెన్నై:** టీమిండియా స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ రాజ్‌కోట్ టెస్టుమధ్యలోనే ఇంటికి పోవడం వెనుక ఆయన తల్లి ఒక్కసారిగా అనారోగ్యం పాలుకావడమే. ఫ్యామిలీ ఎమర్జెన్సీయే ఆతడిని వెంటనే ఇంటికి రప్పించింది. వందో టెస్టు ఆడుతున్న క్రమంలో అశ్విన్ సతీమణి ప్రీతి తొలిసారి స్పందించారు. రాజ్‌కోట్ టెస్టు జరుగుతోందని, అశ్విన్ 500 వికెట్ల ఘనత సాధించాడని, కాసేపటికే మా పిల్లలు స్కూలునుంచి తిరిగి వచ్చారని, మేమంతా అశ్విన్‌కుఅ భినందనలు చెపుతూ కాల్‌చేస్తున్నవారికి సమాధానాలిస్తున్నామని, ఆసమయంలో మా అత్తయ్య ఒక్కసారిగా కుప్పకూలిపోయారని, వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లామని, ఆసమయంలో అశ్విన్‌కు వెంటనే చెప్పకూడదని భావించి ఛతేశ్వర్ పుజారాకు కాల్‌చేసి వివరించానని ప్రీతి చెప్పింది. పుజారా కుటుంబం మాకు గొప్పసాయం చేసింది. స్కానింగ్ రిపోర్టులుచూసాక అశ్విన్ తలివద్దనే ఉంటే బాగుంటుందని వైద్యులు చెప్పారని, వెంటనే అశ్విన్‌కు కాల్‌చేసామని వివరించింది. అశ్విన్ వెంటనే బయలుదేరేందుకు సాయంచేసిన కెప్టెన్ రోహిత్‌శర్మ, కోచ్ రాహుల్‌ద్రవిడ్, బిసిసిఐకి ధన్యవాదాలు ఆఇతడు ఇంటికి చేరుకోడానికి అన్ని ఏర్పాట్లుచేసారని, ఆరోజు రాత్రి పొద్దుపోయాక అశ్విన్ ఇంటికి వచ్చాడని ప్రీతి చెప్పింది. నేరుగా ఆసుపత్రికి చేరుకుని ఐసియులోని తల్లినిచూసాడని, భావోద్వేగానికి లోనయ్యాడనిఆతని భార్య వివరించింది. కోలుకున్న తర్వాత జట్టులో చేరాలని కోరామని, గేమ్‌ను మధ్యలోనే వదలడం ఆతడి వ్యక్తిత్వం కాదని, తన జట్టును గెలిపించలేకపోతే గిల్టీగా ఉంటాడని, అందువల్లనే వెంటనేమళ్లీ జట్టులో చేరాడని ప్రీతి వివరించారు.

## ముంబయిలో గల్లీక్రికెట్ టోర్నీ షురూ!
### టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్ నటుల చేతుల్లో టీమ్‌లు
### టెన్నిస్‌బాల్‌క్రికెట్ టి10కు భారీ పాపులారిటీ

**ముంబయి:** ఇండియన్‌స్ట్రీట్ ప్రీమియర్‌లీగ్ 2024 అరంగేట్ర సీజన్‌కు రంగం సిద్ధంచేసారు. టెన్నిస్ బాల్‌తో జరిగే ఈ టి10 క్రికెట్ లీగ్‌లో భారత స్టార్ హీరోలు భాగమయ్యారు. ఆరునుంచి 15వరకూ ఈ గల్లి క్రికెట్‌టోర్నీ జరుగుతుంది. మహారాష్ట్ర దాదోజి కొండదేవ్ స్టేడియంలో ఈసీజన్ మ్యాచ్‌లు జరుగుతాయి. మొత్తం ఆరుజట్లు తలపడుతున్నాయి. మాజీ ముంబై, శ్రీనర్ కెవీర్, ఫాల్కన్ రైజర్స్ హైదరాబాద్, చెన్నై సింగమ్స్, బెంగళూరు స్ట్రైకర్స్, టైగర్స్ ఆఫ్ కోల్‌కత్తా జట్లు ఈటోర్నీటైటిల్ కోసం పోటీపడుతున్నాయి. ఫాల్కన్ రైజర్స్ హైదరాబాద్ ఝట్టును టాలివుడ్ స్టార్ రామ్‌చరణ్ కొనుగోలుచేసాడు. మాజీ ముంబై ఫ్రాంచైజీని అమితాబ్ బచ్చన్, చెన్నై సింగమ్స్‌ను సూర్యశివకుమార్, బెంగళూరుస్ట్రైకర్స్ హృతిక్‌రోషన్, టైగర్స్ ఆఫ్ కోల్‌కత్తా జట్టును సైఫ్ ఆలీఖాన్ కరీనా కపూర్‌లు కొనుగోలు చేసారు. టోర్నీకి మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి చీఫ్ మెంటార్‌గా ఉన్నారు. మాజీ క్రికెటర్లుప్రవీణ్ ఆమ్రే, జతిన్ పరాంజపేలు సెలక్షన్ కమిటీ సభ్యులుగా ఉన్నారు. తొలిమ్యాచ్‌లో శ్రీనగర్‌కెవీర్ వర్సెస్ మాజీ ముంబయి జట్లు తలపడుతున్నాయి. ఫాల్కన్‌రైజర్స్ హైదరాబాద్ శుక్రవారం బెంగళూరు స్ట్రైకర్స్‌తో తలపడుతుంది.

## పాకిస్థాన్ క్రికెటర్ల ఫిట్‌నెస్‌కు ఆర్మీశిక్షణ
### సిక్సర్లకోసం పిసిబి చీఫ్ పాట్లు



**కరాచి:** పాకిస్థాన్‌క్రికెటర్లు ఫిట్‌నెస్ పరంగా ఇతరవిదేశీ క్రికెటర్లకు సరితూగడంలేదని పాకిస్తాన్‌క్రికెట్‌బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. పిఎస్ఎల్ సీజన్‌ముగిసిన వెంటనే జాతీయజట్టు సభ్యులందరికీ పాక్ సైన్యంలో శిక్షణ ఇప్పించాలని నిర్ణయించింది. సైన్యంలో శిక్షణతో ఆటగాళ్ల ఫిట్‌నెస్ మెరుగుపడు తుందని భావిస్తోంది. విదేశా ఆటగాళ్ల తరహాలో పాకిస్థాన్ ఆటగాళ్లు ఫిట్‌గా లేకపోవడం, తరచూ గాయాలబారిన పడుతుండటం సిక్సర్లు కొట్టలేకపోవడంతో పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు ఈనిర్ణయం తీసుకుంది. విదేశీ ఆటగాళ్లలా ఫిట్‌గా ఉండాలంటే పిక్‌క్రికెటర్లకు ఆర్మీ శిక్షణ అవసరమని పిసిబి భావిస్తోంది. ఇదే సమాచారం క్రికెటర్లు చెప్పామని పీసీబీ ఛైర్మన్ మొహిసిన్ నక్వీ తెలిపారు. పిఎస్‌ఎల్‌ముగిసిన వెంటనే పాకిస్థాన్ ఆర్మీతో పదిరోజుల శిక్షణశిబిరం ఉంటుందన్నారు. ఆటగాళ్లు సిక్స్‌లు బాదడంలో ఇబ్బంది పడుతుండటంతో ఈనిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. లాహోర్‌లో తానుచూసిన కొన్ని మ్యాచ్‌ల్లో పాకిస్థాన్ బ్యాటర్లు ఎవరూ కూడా సిక్స్‌లు కొట్టలేకపోయారు. బంతిని స్టాండ్స్‌లోకి పంపించలేకపోయారు. విదేశీక్రికెటర్లు సులువుగా సిక్సర్లు బాదేస్తున్నారని, పిఎస్‌ఎల్‌ముగిసిన వెంటనే న్యూజిలాండ్, ఐర్లాండ్, ఇంగ్లండ్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లున్నాయని, జూన్‌లో టి20 ప్రపంచకప్ ఉందని, ఫిట్‌నెస్ శిబిరం నిర్వహించేందుకు తగినంత సమయం కూడా లేదని నక్వీ అన్నారు. కాకుల్‌మిలిటరీ అకాడమీలో మార్చి 25నుంచి ఏప్రిల్ 8వరకూ ఆర్మీ శిక్షణశిబిరం నిర్వహిస్తామని పాక్‌సైనిక అధికారులు క్రికెటర్లకు సాయం అందిస్తారన్నారు. విదేశీ టీమ్స్ అనుసరించే ఫిట్‌నెస్‌ప్రమాణాలు పాటించాలని, యోయోటెస్ట్‌తో ఆటగాళ్ల ఫిట్‌నెస్‌ను తరచూ చెక్‌చేయాలనిసూచనలు అందుతున్నాయి.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.